epaper.samayamdaily.net APTEL/2006/18267

SAMAYAM

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

సంపుటి: 19 | సంచిక: 181 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 9 మే 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ, విశేష ప్రజాదారణ పొందుతున్న 'సమయం న్యూస్' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను. ఆసక్తి, అనుభవం కలిగిన వారు సంప్రదించండి.

**7036644111, 9490140565**



## అదుపు తప్పిన శాంతిభద్రతలు

- రాష్ట్రంలో వరుస హత్యలు ఆందోళనకరం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2



## యువత మత్తుకు దూరంగా ఉండాలి

టాలెంట్ ఉంటేనే ఉద్యోగాలు వస్తాయి
మహిళలకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం
మంత్రి కొండా సురేఖ

2

# బెంగాల్ రాజకీయాల్లో బీజేపీ శకం



- రాష్ట్ర సీఎంగా సువేందు అధికారి
- శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ
- నేడు సీఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం
- ప్రధాని మోడీ, అమిత్ షా, తదితరులు హాజరు

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. రాష్ట్రంలో తొలిసారిగా బీజేపీ ప్రభుత్వం కొలువుదీరబోతోంది. టీఎంసీ కంచుకోటను బద్ధలు కొట్టి, కమల దళాన్ని విజయతీరాలకు చేర్చిన సువేందు అధికారిని బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని విశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

4

# మైనారిటీల సంక్షేమమే లక్ష్యం



- పాత ఆటోలకు ఉచితంగా ఎలక్ట్రిక్ రెట్రో ఫిట్టింగ్
- 'సర్' పేరిట జరిగే ఓట్ల తొలగింపు కుట్రలను తిప్పికొట్టాలి
- హజ్ యాత్రికుల బస్సులకు సీఎం రేవంత్ పచ్చజెండా

తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నాంపల్లిలో హజ్ యాత్రికుల బస్సులను ప్రారంభించిన సీఎం.. మైనారిటీల వాటాను వారికి అందించడంలో వెనకడుగు వేయబోమని హామీ ఇచ్చారు. గత ప్రమాద బాధితులను ఆదుకున్న తీరును గుర్తు చేస్తూ.. ఆటో డ్రైవర్లకు ఉచితంగా ఎలక్ట్రిక్ కిట్లు, విద్యార్థుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. మైనారిటీల ఓట్ల తొలగింపు కుట్రలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి వాటిని తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

**హైదరాబాద్, మే 08:** తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నాంపల్లిలో హజ్ యాత్రికుల బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ మైనారిటీల వాటాను వారికి అందించడంలో ప్రభుత్వం వెనకడుగు వేయబోదని హామీ ఇచ్చారు.

### బాధిత కుటుంబాలకు అండగా

గత ఏడాది హజ్ యాత్రకు వెళ్లిన సమయంలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది మృతి చెందిన ఘటనను సీఎం గుర్తు చేసుకున్నారు. ఆ విపత్కర సమయంలో ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించి, మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం అందించి ఆదుకుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వైట్ కాలర్ ఉద్యోగాల కంటే బ్లూ కాలర్ ఉద్యోగాలకు డిమాండ్ ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. అమెరికా కంటే జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని.. ఈ అవకాశాలను మన యువత అందుకోవాలనే ఉద్దేశంతో ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేసి నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

### ఆటో డ్రైవర్లకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్

హైదరాబాద్‌లో వేలాది మంది మైనారిటీ సోదరులు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారని.. వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందని సీఎం చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న పాత ఆటోలన్నింటికీ ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేసి, వాటిని ఎలక్ట్రిక్ ఆటోలుగా మారుస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల

మిగతా 2 లో

# విజయ్ అనే నేను..

- ముహూర్తం ఫిక్స్
- రాహుల్‌కు ఆహ్వానం..
- సినీ ప్రముఖులు రాక..!!

తమిళనాడు రాజకీయాల్లో ఒక కొత్త శకం ఆరంభం కాబోతోంది. వెండితెరపై 'దళపతి'గా కోట్లాది మంది నీరాజనాలు అందుకున్న విజయ్, ఇప్పుడు నిజ జీవితంలో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించబోతున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఐదు రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరదించుతూ, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల మద్దతు విజయ్ పక్షాన చేరింది. అన్నీ కుదిరితే శనివారం విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు.

4





# దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

- ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- 430 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన

02

దేశం మొత్తం తన నియోజకవర్గం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చడంతో పాటు కృష్ణా జలాలతో సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.



## పొంగులేటితో డీజీపీ భేటీ

02

సచివాలయంలో మర్యాదపూర్వక సమావేశం



## థలసేమియా అంటువ్యాధి కాదు

వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

2

# రిటైర్డ్ ఐపీఎస్ భార్య దారుణ హత్య

- పనిమనిషి కల్పన ఆధ్వర్యంలో నేపాలీ గ్యాంగ్ ఘాతుకం
- నగదు, బంగారం దోచుకెళ్లిన దుండగులు
- నిందితుల కోసం గాలిస్తున్నాం: సీపీ సజ్జనార్

నగరంలోని అత్యంత భద్రత కలిగిన జూబ్లీహిల్స్ ప్రశాసన్ నగర్‌లో ఘోరం జరిగింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనుజ (55) దారుణ హత్యకు గురయ్యారు. గత ఎనిమిది నెలలుగా ఆ ఇంట్లో పనిమనిషిగా ఉంటున్న నేపాల్‌కు చెందిన కల్పన.. తన ముఠాతో కలిసి ఈ ఘాతుకానికి ఒడిగట్టింది. గురువారం అర్ధరాత్రి సమయంలో నిందితులు ఇంటి వెనుక గేటు గుండా లోపలికి ప్రవేశించి.. తనుజ చేతులు కట్టేసి, నోట్లో బట్టలు కుక్కి ప్రాణాలు తీశారు. హత్య అనంతరం ఇంట్లోని బంగారం, నగదు దోపిడీ చేసి పరారయ్యారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నివసించే ప్రాంతంలో ఈ ఘటన జరగడం నగరంలో తీవ్ర కలకలం రేపింది. నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ సంఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.



# గవర్నెన్స్‌లో 'స్పీడ్' పెరగాలి

- మాన్యువల్ ఫైళ్లకు కాలం చెల్లాలి!
- ఫైళ్ల క్లియరెన్స్ గంటల వ్యవధిలోనే జరగాలి
- ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దు
- వాట్సాప్ ద్వారా 90 శాతం సేవలు..
- కలెక్టర్ల సదస్సులో సీఎం కీలక ఆదేశాలు

2



**అమరావతి, మే 8:** స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌లో ఫైళ్ల క్లియరెన్స్ అనేది అతి ముఖ్యమైన అంశమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎస్, సెక్రటరీలు, హెచ్‌వోడీలు మొదలుకొని.. మండల స్థాయి వరకు ఫైళ్ల క్లియరెన్సుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందిస్తూ.. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృథా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు. మాన్యువల్ ఫైళ్లనేవి దాదాపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సులో ఫైళ్లక్లియరెన్స్, అవేర్, డేటా లేక్ అంశాలపై సీఎం సమీక్షించారు. ఫైళ్లను త్వరగా క్లియర్ చేస్తే ప్రభుత్వ సేవలు మరింత త్వరగా అందుతాయని సీఎం అన్నారు. పాలనకు టెక్నాలజీ అనుసంధానించడంతోపాటు... హ్యూమన్ టచ్ కూడా ముఖ్యమని వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో అదుపు తప్పిన శాంతిభద్రతలు

**హైదరాబాద్, మే 08 :** రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో శాంతిభద్రతలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ యంత్రాంగం మొత్తాన్ని రాజకీయ కక్షసాధింపులు, ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసమే మళ్లించడం వల్లనే ప్రజల రక్షణ, భద్రత గాలిలో కలిసిపోయిందని విమర్శించారు. శాంతిభద్రతల క్షీణతపై బీఆర్ఎస్ ప్రతినిధి బృందం డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే హైదరాబాద్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీఐజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ భార్య అత్యంత దారుణంగా హత్యకు గురైన వార్త రావడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు. అంతేకాకుండా నిన్న రాత్రి సికింద్రాబాద్‌లో నడిరోడ్డుపై ఒక యువకుడిని అతి దారుణంగా కత్తితో పొడిచి చంపిన ఘటన నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిందని, ఇది సామాన్య పౌరుల్లో పెరుగుతున్న అభద్రతా భావానికి అద్దం పడుతోందని స్పష్టం చేశారు. నేరాల నివారణ, ప్రజా భద్రతపై దృష్టి పెట్టాల్సిన పోలీస్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ తీరును విమర్శించే సోషల్ మీడియా గొంతులపై అక్రమ కేసులు బనాయించేందుకు వాడుకుంటోందని ఆరోపించారు. పోలీస్ వ్యవస్థను రాజకీయ కక్షసాధింపు చర్యలకు వాడుకోవడం వల్లనే శాంతిభద్రతలు కుప్పకూలాయని స్పష్టం చేశారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు భారీగా పెరిగినట్లు తాజా ఎన్సీఆర్బీ నివేదికలు చెబుతున్నాయని, ఇది ప్రస్తుత ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని కేటీఆర్ గుర్తుచేశారు. హోం శాఖను కూడా తన వద్దే ఉంచుకున్న రేవంత్ రెడ్డి ప్రజల ఆస్తిపాస్తులను, ప్రాణాలను రక్షించడంలోనూ, శాంతిభద్రతలను కాపాడటంలోనూ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజకీయ వేధింపులు ఆపి, పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రజల్లో భరోసా కల్పించేలా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరిస్థితుల్లో సామాన్య ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం తన బాధ్యతను విస్మరిస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రతి పౌరుడికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత హోం మంత్రిగా రేవంత్ రెడ్డిపై ఉందని, ఆయన తన విధుల్లో విఫలమయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా వ్యవస్థలను ప్రక్షాళన చేసి నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# మంత్రి పొంగులేటితో డీజీపీ సీవీ ఆనంద్ భేటీ

**సచివాలయంలో మర్యాదపూర్వక సమావేశం**

**పోలీసింగ్‌లో రాష్ట్రం ఆదర్శంగా నిలవాలని ఆకాంక్ష**

**హైదరాబాద్, మే 08:** రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ శుక్రవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో డీజీపీ మంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలుపగా.. ప్రతిగా మంత్రి పొంగులేటి సైతం డీజీపీకి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. పోలీసింగ్ వ్యవస్థలో రాష్ట్రం ఉన్నత శిఖరాలను చేరుకునేలా నిరంతరం కృషి చేయాలని మంత్రి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా అభిలషించారు. శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆయన తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# మూసీ పునరుజ్జీవనం ఒక సామాజిక బాధ్యత

**క్యాబినెట్ సబ్ కమిటీ**

**హైదరాబాద్, మే 08:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు కేవలం ఒక నది ప్రక్షాళన మాత్రమే కాదని, అది ఒక సామాజిక బాధ్యత అని క్యాబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి అంటే మనుషులను దూరం చేయడం కాదని, వారిని భాగస్వాములను చేయడమేనని తెలుపుతూ అధికారులకు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ ప్రాజెక్టును అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు తీసుకువెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల్లో ఉన్న ప్రతి అనుమానాన్ని నివృత్తి చేసి, వారిలో పూర్తిస్థాయి విశ్వసనీయత కలిగించేలా అధికారుల కార్యాచరణ ఉండాలని సబ్ కమిటీ ఆదేశించింది. ప్రజల ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని కమిటీ నొక్కి చెప్పింది. ప్రజల ఆస్తులకు, నివాసాలకు కనీస నష్టం కూడా కలగకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచిస్తోంది. ప్రాజెక్టు రూపకల్పనలో భాగంగా ఇప్పటికే ఉన్న నిర్మాణాల పై అతి తక్కువ ప్రభావం పడేలా అలైన్ మెంట్ ను మార్చుకోవాలని కమిటీ సూచించింది. అత్యంత జాగ్రత్తగా ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకువెళ్లాలని అధికారులను ఆదేశించింది. మూసీ పునరుజ్జీవనం ద్వారా నగరం రూపురేఖలు మారడమే కాకుండా, పరివాహక ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని కమిటీ అభిప్రాయపడింది. అభివృద్ధి, ప్రజా హితం రెండూ సమాంతరంగా సాగాలని అధికారులకు దిశానిర్దేశం చేసింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజా భవన్ లో జరిగిన ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తో కలిసి ఉన్నత స్థాయి అధికారులతో ప్రాజెక్టు పురోగతిని సమీక్షించారు. ఈ ప్రాజెక్టును 5 దశల్లో 55 కిలోమీటర్ల మేర చేపట్టనుండగా, తొలి దశ పనులను సుమారు 7,055 కోట్ల వ్యయంతో ప్రారంభించనున్నారు. దీని కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి నిధులు సమకూర్చుకునేందుకు జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని అధికారులు వెల్లడించారు. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ల నుంచి బాపు ఘాట్ వరకు ఉన్న 21 కిలోమీటర్ల పరిధిలో, ఎటువంటి ప్రభావం లేని తొలి ఐదు కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రులు ఆదేశించారు. నదిలోని చెత్తను తొలగించి శుభ్రపరచడం, నది గర్భాన్ని లోతు చేయడం, వరద నియంత్రణ కోసం రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, నదికి రెండు వైపులా రోడ్లు, డ్రైనేజీ కాల్వల నిర్మాణం వంటి పనులు చేపట్టనున్నారు. నీటి నిల్వ కోసం బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయనున్నట్లు అధికారులు సమగ్ర ప్రాజెక్టు నివేదిక ద్వారా వివరించారు. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. టూరిజం అభివృద్ధిలో భాగంగా నదిలో పలుచోట్ల రబ్బర్ డ్యామ్ లను ఏర్పాటు చేయనున్నారు, ఇవి నీటి నిల్వను పెంచడమే కాకుండా బోటింగ్ వంటి సౌకర్యాలకు ఉపయోగపడతాయి. ఈ ప్రాజెక్టు అమలుకు ప్రభుత్వం స్పష్టమైన గడువును నిర్ణయించింది. అన్ని రకాల అనుమతులు పూర్తి చేసుకుని 2026 ఆగస్టు నాటికి పనులు ప్రారంభించి, డిసెంబర్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూనే, ఐఐటీ, జేఎన్టీయూ వంటి సంస్థల సాంకేతిక సహకారం తీసుకోవాలని సూచించారు.

# మైనారిటీల సంక్షేమమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ఇంధన ఖర్చులు తగ్గి, ఆటో డ్రైవర్ల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని ఆయన వివరించారు.

**కుట్రలను తిప్పికొట్టాలి**

ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ తమకు హిందూ, ముస్లిం అనే భేదాలు లేవని.. అందరూ భాయ్ భాయ్ గా ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని అన్నారు. అయితే 'సర్' (ఝుతీట) పేరుతో కొందరు తెలంగాణలో ఓట్లు తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారని.. ఇతర రాష్ట్రాల్లో జరిగినట్లు మన దగ్గర జరగనివ్వకూడదని హెచ్చరించారు. ఈ కుట్రలను ప్రజలందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

**విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు**

మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్య, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలని అధికారులను ఆదేశించారు. మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ కాలేజీల్లో స్కిల్ డెవలప్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. మైనారిటీ పాఠశాలల్లో సైతం ఏఐ ఆధారిత బోధనను ప్రవేశపెట్టాలని.. తద్వారా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా



తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు అజారుద్దీన్, షబ్బీర్ అలీ, ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, అనిల్ కుమార్ యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు. గ్రూప్స్ పరీక్షల్లో విజయం సాధించిన మైనారిటీ అభ్యర్థులకు మైనారిటీ సంక్షేమ శాఖలోనే కీలక బాధ్యతలు అప్పగించాలని సీఎం సూచించారు. చదువులో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించారు.

# దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

- కొడంగల్ ను ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తాం
- 430 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన
- పేదల తిరుపతిగా మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**కొడంగల్, మే 08:** దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్ ను ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత నియోజకవర్గం కొడంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌలతాబాద్ వెంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు.

**పేదల తిరుపతిగా ఆలయాల అభివృద్ధి**

ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయడం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఒకవైపు గుడి.. మరోవైపు గడి ఏకమైన ఈ నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చడానికి అందరూ కలిసి రావడం అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావడం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ గుడికి కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తారని.. దీంతో కొడంగల్ కు దేశంలో గుర్తింపు వస్తుందని తెలిపారు.

**కృష్ణా జలాలతో కొడంగల్ సస్యశ్యామలం**

కొడంగల్ – నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. అనుమతులు వచ్చాయని, ఏడాదిన్నర లోపు పూర్తి చేద్దామని చెప్పుకొచ్చారు. కృష్ణా నదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలని అన్నారు. కృష్ణా జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్రపోవద్దని స్థానిక నేతలకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు సీఎం పదవి దక్కిందని అన్నారు. కొడంగల్ నుంచే దౌలతాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. కృష్ణ – వికారాబాద్ రైల్వేలైన్ త్వరలో పూర్తవుతుందని స్పష్టం చేశారు.

రేకులపాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలను ఆరు నెలల్లో ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు. 20 ఎకరాల్లో లగచర్ల వద్ద విద్యా హబ్ గా మారుస్తున్నామని సీఎం ఉద్ఘాటించారు. ఇక్కడ అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో ఉండాలని.. ఆ తర్వాత అందరం కలిసి పనిచేయాలని సూచించారు. 2034 వరకు గుంపులు, గ్రూపులు పక్కన పెట్టాలని.. అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. కొడంగల్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# రిటైర్డ్ ఐపీఎస్ భార్య దారుణ హత్య

- పనిమనిషి కల్పన ఆధ్వర్యంలో నేపాలీ గ్యాంగ్ ఘాతుకం
- నగదు, బంగారం దోచుకెళ్లిన దుండగులు
- నిందితుల కోసం గాలిస్తున్నాం: సీపీ సజ్జనార్

**హైదరాబాద్, మే 08:** జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో దారుణ హత్య జరిగింది. విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ ధర్మపత్ని తనుజ (55) దారుణ హత్యకు గురయ్యారు. రిటైర్డ్ ఐపీఎస్ నివాసంలో పని చేస్తున్న నేపాల్‌కు చెందిన పనిమనిషి కల్పన ఈ హత్యలో కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. పోలీసుల అనుమానం ప్రకారం కల్పన మరో ముగ్గురితో కలిసి ముందస్తు ప్రణాళికతో ఈ హత్యకు పాల్పడింది. తనుజ ఒంటరిగా ఉన్న విషయాన్ని తన గ్యాంగ్‌కు చెప్పిన కల్పన.. గురువారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో వారితో కలిసి ఈ ఘాతుకానికి ఒడిగట్టింది. హత్య అనంతరం ఇంట్లో ఉన్న బంగారం, నగదు తీసుకుని నిందితులు పరారైనట్లు పోలీసులు భావిస్తున్నారు. గత 8 నెలలుగా ఆ ఇంట్లో కల్పన పని చేస్తోంది. మరోవైపు ఘటనాస్థలికి ఉన్నతాధికారులు చేరుకుని పరిశీలించారు. కేసును అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్న పోలీసులు నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల నివాస ప్రాంతంలో హత్య జరగడం సంచలనంగా మారింది. హత్య విషయం తెలిసిన వెంటనే విశ్రాంత ఐపీఎస్ అధికారి ఇంటికి ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్ చేరుకున్నారు. వినయ్ రంజన్ రాయ్ ప్రస్తుతం బెంగళూరులో ఉన్నట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీపీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనుజ (55) హత్యకు సంబంధించిన వివరాలను హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సీపీ సజ్జనార్ మీడియాకు వెల్లడించారు. రిటైర్డ్ డీజీపీ భార్య తనుజను గురువారం రాత్రి రెండు గంటలకు దుండగులు హత్య చేశారని చెప్పారు. ఇది నేపాలీ గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా ఒక అంచనాకు వచ్చామని అన్నారు. కొన్ని క్లూస్ లభించాయని, వాటి ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నేపాలీ పనివాళ్లపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేపాల్ పని మనుషులు ఇంట్లో ఎవరూ లేనప్పుడు నేరాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. గురువారం రాత్రి రిటైర్డ్ డీజీపీ ఇంట్లో ఎవరూ లేనప్పుడు పనిమనిషి కల్పన అనే మహిళ మరికొందరితో కలిసి ఈ దారుణం చేసిందని తెలిపారు. ఈ ఘటన సమయంలో పిల్లలు ఇద్దరు పై ఫ్లోర్‌లో ఉన్నారని, తనుజ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్నారని వివరించారు. ఇంట్లో ఉన్న పనిమనిషి కల్పనతో బయట వ్యక్తులు కాంటాక్ట్ పెట్టుకుని ఈ క్రైమ్ చేశారని చెప్పారు. ప్రజలు భయాందోళనకు గురికావద్దని, నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. నేపాలీ పనిమనుషులు ఇంట్లో ఏడాది, రెండేళ్లు పని చేసినా వారిపై నిఘా ఉంచాలని సీపీ సజ్జనార్ అన్నారు. చేతులు కట్టేసి నోట్లో బట్టలు కుక్కి ఆమెను ఈ గ్యాంగ్ హత్య చేసిందని సీపీ చెప్పారు. రిటైర్డ్ డీజీపీ తల్లి కోసం ఆమె హైదరాబాద్ వచ్చారని తెలిపారు. ఇటీవల రిటైర్డ్ డీజీపీ తల్లి మరణించారని, అప్పటి నుంచి తనుజ ఇక్కడే ఉంటున్నారని వివరించారు. ఈ కేసులో ఎంత బంగారం, నగదు పోయిందనే అంశాలపై ఆరా తీస్తున్నామని తెలిపారు. నిందితులు బ్యాక్ గేట్ నుంచి ఇంట్లోకి ప్రవేశించారని, ఘటన అనంతరం వెనుక నుంచి పారిపోయారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# థలసేమియా అంటువ్యాధి కాదు

**హైదరాబాద్, మే 08:** థలసేమియా అంటువ్యాధి కాదని.. ఇది జన్యుపరమైన లోపంతో వచ్చే వ్యాధి అని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. మేనరిక వివాహాల వల్ల ఈ ముప్పు పెరుగుతుందని హెచ్చరించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. యువత వివాహానికి ముందు తప్పనిసరిగా స్క్రీనింగ్ చేయించుకోవాలని మంత్రి సూచించారు. కొత్త దంపతులకు జన్యు వ్యాధులపై అవగాహన కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికే 11 లక్షల మందికి సికిల్ సెల్ పరీక్షలు పూర్తి చేశామన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స, అవసరమైన మందులు అందిస్తున్నట్లు వెల్లడించారు. బాధితులకు క్రమం తప్పకుండా రక్త మార్పిడి, ఐరన్ చిలేషన్ థెరపీ అవసరమని మంత్రి చెప్పారు. నిమ్స్ లో చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు.

# యువత మత్తుకు దూరంగా ఉండాలి

**హనుమకొండ, మే 08:** యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. యువత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. టాలెంట్ ఆధారంగా మాత్రమే ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా కాళోజీ కళాక్షేత్రంలో మెగా జాబ్ మేళా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కలెక్టర్ సత్య శారదాదేవి పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాకు నిరుద్యోగులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. సమాజంలో ఇప్పటి జనరేషన్‌లో చాలా మార్పులు వచ్చాయని చెప్పుకొచ్చారు. మనం తప్పు చేయనంతవరకు ఎవరికీ భయపడొద్దని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. యువత ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య వ్యాఖ్యానించారు. నిత్యం మనలో మనం యుద్ధం చేసుకోవాలని అన్నారు. యువత ఉద్యోగాల ప్రయత్నాలను ఆపొద్దని చెప్పుకొచ్చారు. యువత కష్టపడి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఎంపీ కడియం కావ్య పేర్కొన్నారు. ఏఐ వచ్చిన తర్వాత ఉన్న ఉద్యోగాలు పోతున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. నేటి పోటీని తట్టుకొని నిలబడాలని అన్నారు. ఉద్యోగం ఎక్కడైనా చేసేందుకు నిరుద్యోగులు సిద్ధంగా ఉండాలని చెప్పుకొచ్చారు. ఆర్మీలో తెలంగాణ యువత ప్రాతినిధ్యం తక్కువ అని తెలిపారు. ఉద్యోగం రావాలంటే నైపుణ్యం కలిగి ఉండాలని అన్నారు.

# ప్రాతినిధ్యం పెంచాలంటే చట్టమే దిక్కు!

## ■ మహిళా సాధికారతపై ఎందుకీ డ్రామాలు?

**(మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి)**

మహిళా రేజర్వేషన్ల కోసం ఎన్డీఏ ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టింది..ఆ బిల్లు వీగిపోయింది..ఇదంతా కాంగ్రెస్ పార్టీ వల్లనేనని బిజెపి నాయకులు దుమ్మెత్తి పోశారు..హస్తం పార్టీ నాయకుల వల్ల మహిళా లోకానికి తీరని అన్యాయం జరిగిపోయిందని ప్రధాని మోడీ సహా కమలం పార్టీ నాయకులంతా తెగ మదనపడిపోయారు..

### ఇదంతా బాగానే ఉంది..ఆ తర్వాత బిజెపి ఏం చేసినట్టు..ఏం చేస్తున్నట్టు..



మొన్నటికి మొన్న నియోజకవర్గాల పునర్విభజనతో అనుసంధానం చేసి, రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చి, అభాసుపాలైన నరేంద్ర మోదీ ప్రభుత్వం తొలిసారి ఓ కీలకమైన బిల్లును నెగ్గించుకోలేక పోయామనే బాధను ఎక్కడా వ్యక్తం చేసినట్లు కనిపించడం లేదు. కనీసం ఆ విధంగా ఎందుకు జరిగిందో ఆత్మవిమర్శ చేసుకునే ప్రయత్నం కూడా చేయలేదు. లోక్ సభలో బిల్లు వీగిపోగానే, తాము అందుకోసమే ఎదురు చూస్తున్నాం అన్నట్లుగా పార్లమెంట్ లోనే మొత్తం ఎన్డీయే మహిళల ఎంపీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు.

**ఆ మర్నాడే దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలను "మహిళా వ్యతిరేకులు" అంటూ పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా వెంటనే పశ్చిమ బెంగాల్, తమిళనాడులో ఎన్నికల ప్రచారానికి వెళ్లి మహిళలు పెద్ద సంఖ్యలో పార్లమెంటులోకి ప్రవేశించకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయంటూ బాధ పడిపోయారు.**



ప్రధానంగా కాంగ్రెస్ పార్టీని,ఆ పార్టీ నాయకుల పేర్లను ప్రత్యేకంగా ప్రస్తావించి వారంతా –మహిళా వ్యతిరేకులు' అంటూ ముద్ర వేశారు. తమ కుటుంభ సభ్యులు మినహా ఇతర మహిళలు ఎవ్వరూ అధికార పదవులు చేపట్టడం వారికి ఇష్టం ఉండదు అంటూ చెప్పుకొచ్చారు. ఎన్నికల నియమావళి అమలులో ఉందని కూడా మరచిపోయి, ప్రధాని మోదీ జాతిని ఉద్దేశించి ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకొని మాట్లాడారు. ఫిర్యాదును ఎన్నికల కమిషన్ లెక్కచేయక పోవడంతో ఈ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టు ముందుకు చేరింది. మొత్తంగా ఇలా మహిళల సానుభూతి పొందడం ద్వారా, ఎస్ఐఆర్, ఎన్నికల కమిషన్ లను ఆలంబనగా చేసుకొని ఈ రెండు రాష్ట్రాలలో అసాధ్యం అనుకొంటున్న ఎన్నికల విజయాన్ని కైవసం చేసుకోవాలని తీవ్ర ప్రయత్నాలు చేశారు బిజెపి పెద్దలు.

**గడాచిన ఇరవై ఏళ్లలో భారత దేశ ఎన్నికల ఎన్నికలలో మహిళల ఓటింగ్ శాతం పెరుగుతూ వస్తుండటం, పైగా వారి ఓట్లను ఆకట్టుకున్న పార్టీ అధికారం చేపట్టడం సులభం అనే సంకేతాలు వెలువడుతూ ఉండడంతో 2029 నాటికి మహిళలను బలమైన ఓటు బ్యాంకుగా మలచుకునేందుకు బిజెపి నేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టంగా తెలిసిపోతోంది.**

ఏదో హడావిడి చేసి మహిళల ఓట్లను దోచుకుందామని తప్ప నిజంగా మహిళల రాజకీయ సాధికారికత పట్ల లేదని చాలా రాజకీయ పార్టీల తీరుతెన్నులు స్పష్టం చేస్తున్నాయి. చివరకు మహిళల నేతృత్వంలోని పార్టీలలో సహితం మహిళలకు ప్రాధాన్యత అంతంత మాత్రమే అని చెప్పవచ్చు. కేవలం టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ మాత్రమే మహిళలకు ఎన్నికలలో మిగిలిన పార్టీలకన్నా మెరుగైన ప్రాతినిధ్యం కల్పిస్తున్నారు. మహిళా విరోధులైన పార్టీలకు బుద్ధి చెప్పండి' అనే సందేశంతో దేశ వ్యాప్తంగా బీజేపీ –మహిళా అక్రోశ్ (ఆగ్రహ) యాత్రలు' నిర్వహించింది.

**ఇక ఇప్పుడు బీజేపీలో సర్వం తామే అన్నట్లు వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, హోమ్ మంత్రి అమిత్ షా పార్టీలో, తమ ప్రభుత్వాలలో మహిళలకు లభిస్తున్న ప్రాధాన్యతల గురించిన ప్రశ్నలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గత జనవరిలో బిజెపి అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్ ఏర్పర్చబోయే పార్టీ కార్యవర్గంలో మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలనే డిమాండ్ పార్టీ మహిళా నేతల నుంచే మొదలైంది.**

మహిళా అక్రోశ్ యాత్ర'లలో మహిళా నాయకులకు నామమాత్రపు ప్రాధాన్యత మాత్రమే ఉంటుంది. హైదరాబాద్ లో ఏప్రిల్ 23న జరిపిన యాత్రలో జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మినహా పార్టీ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మహిళా నాయకుల పేర్లే లేవు. ప్రసంగాలలో సహితం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు, కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లతో పాటు పార్టీ ఎంపీలకే ప్రాధాన్యత దక్కింది.

ఆడవారిని వంచిస్తున్నారని ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకొని ప్రచారం చేస్తున్న సమయంలో తమ పార్టీలో పార్టీ నియమావళి నిర్దేశించిన విధంగా తమ సంస్థాగత విభాగాలలో మహిళలకు మూడింట ఒక వంతు ప్రాతినిధ్యం మహిళలకు కల్పించాలని పార్టీ నాయకత్వంపై ఒత్తిడి పెరుగుతుంది. "మేము మహిళా సాధికారికత గురించి ఇంత తీవ్రంగా ప్రచారం చేస్తున్న సమయంలో మా ప్రభుత్వాలలో కీలక పదవులతో పాటు పార్టీలో సంస్థాగతంగా మహిళల సంఖ్యను పెంచేలా చూడటానికి పార్టీ నాయకత్వంపై ఒత్తిడి ఉంటుంది" అని పార్టీ సీనియర్ నాయకుడొకరు అంటున్నారు.

**అసలు మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో సంబంధం లేకుండా మహిళలకు మూడింట ఒక వంతు కంటే ఎక్కువ సీట్లు కేటాయించాలని కూడా అంతర్గతంగా ఒత్తిడులు ప్రారంభం అయ్యాయి. ప్రస్తుత లోక్‌సభలో, సభలోని మొత్తం మహిళా ఎంపీల సంఖ్యలో టీఎంసీ 39 శాతంతో అగ్రస్థానంలో ఉంది. బీజేపీ, కాంగ్రెస్ రెండింటిలోనూ మహిళా ఎంపీల వాటా వరుసగా 13 శాతం, 13.4 శాతంతో సమానంగా ఉంది. అయితే, కాంగ్రెస్ (13%) కంటే బీజేపీలో మహిళా అభ్యర్థుల నిష్పత్తి (16%) ఎక్కువగా ఉంది కదా..**

మరో పెద్ద ప్రాంతీయ పార్టీ అయిన డీఎంకేకు లోక్‌సభలో కె. కనిమొళి నాయకత్వం వహిస్తున్నారు. కానీ దాని 22 మందిలో కేవలం ముగ్గురు మాత్రమే మహిళలు (13.6%). కొత్తగా ఎన్నికైన బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ తన బృందాన్ని ఏర్పాటు చేయనున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. మహిళల కేంద్రంగా బీజేపీలో సంస్థాగత పునర్వ్యవస్థీకరణకు కసరత్తు చేయక తప్పని పరిస్థితులు నేడు ఏర్పడుతున్నాయి.

**తమలాగా మరే ఇతర పార్టీ కూడా సంస్థాగతంగా మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడం లేదని బీజేపీ నాయకులు ఇప్పటి వరకు పేర్కొంటున్నారు. "జాతీయ, రాష్ట్ర స్థాయిలలో విభాగాలు కలిగిన మహిళా మోర్చాను పక్కన పెడితే, కేంద్రంలో, ప్రతి రాష్ట్రంలో మూడింట ఒక వంతు కార్యవర్గ సభ్యులు మహిళలే. కొన్ని చోట్ల ఖాళీలు ఏర్పడినా, వాటిని మహిళలతోనే భర్తీ చేస్తాం," అని బీజేపీ ప్రధాన కార్యదర్శి ఒకరు తెలిపారు.**

అయితే, బీజేపీ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, 396 మంది జాతీయ కార్యవర్గ సభ్యులలో కేవలం 37 మంది, అంటే 9 శాతం మంది మాత్రమే మహిళలు ఉన్నారు. ఒక పార్టీలో అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన 12 మంది సభ్యుల పార్లమెంటరీ బోర్డులో సుధా యాదవ్ ఒక్కరే మహిళ ఉన్నారు. 12 మంది జాతీయ ఉపాధ్యక్షులలో ఐదుగురు మహిళలు ఉన్నప్పటికీ, బీజేపీలో కీలకమైన ఏడుగురు ప్రధాన కార్యదర్శులలో మహిళలు ఎవ్వరూ లేరు. అలాగే 11 ను జాతీయ కార్యదర్శులలో ఇద్దరు మహిళలు ఉన్నారు.

**పార్లమెంట్‌లో చర్చల సందర్భంగా బీజేపీ ముఖ్యమంత్రులలో ప్రస్తుతం మహిళలు ఎవ్వరూ లేరని, ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఓ మహిళా ఉన్నప్పటికీ అది కేంద్ర పాలిత ప్రాంతం కావడంతో అధికారాలు అన్ని లెఫ్టనెంట్ జనరల్ చేతిలో కేంద్రీకృతమైనా ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పటి వరకు బీజేపీ అధ్యక్ష పదవిలో మహిళలు ఎవ్వరూ లేరు. బిజెపి ఏర్పడినప్పుడు మొదటి అధ్యక్ష పదవికి విజయరాజే సింధియా పేరు ప్రతిపాదనలోకి వచ్చినా, ఆమె అనారోగ్యం కారణం చూపి వాజపేయికి మార్గం సుగమం చేశారు.**



బిజెపి అధ్యక్షునిగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మొదటి సారిగా పార్టీలో మహిళల ప్రాతినిధ్యం పెంచడం గురించి దృష్టి సారించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో మహిళల ప్రాతినిధ్యాన్ని ఎలా పెంపొందించవచ్చో పరిశీలించడానికి, దివంగత పార్టీ నాయకురాలు సుష్మా స్వరాజ్ నేతృత్వంలో ఒక ఏడుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు.

**జూన్ 2007లో న్యూఢిల్లీలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో తన అధ్యక్ష ప్రసంగంలో సింగ్ ఇలా అన్నారు: "పార్టీకి మహిళల మధ్య విస్తృతమైన మద్దతు ఉంది. శాసనసభలలో వారి సరైన ప్రాతినిధ్యాన్ని పెంపొందించాలని మనం భావిస్తున్నాము. దీని కోసం, పార్టీలో మహిళల సరైన ప్రాతినిధ్యాన్ని పెంచాల్సిన కిఅవసరం ఉంది. పార్టీ కిసంస్థాగత నిర్మాణంలో మహిళలకు 33% రిజర్వేషన్ దక్కాలని నేను విశ్వసిస్తున్నాను."**

స్థానిక స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ప్రతి విభాగంలోనూ మహిళలకు మూడింట ఒక వంతు ప్రాతినిధ్యం కల్పించడం బీజేపీ రాజ్యాంగం ప్రకారం తప్పనిసరి అని, అలా లేకపోతే ఆ విభాగం చట్టబద్ధం కాదని సుష్మా స్వరాజ్ కమిటీ స్పష్టం చేసింది.

**ఆ కమిటీ ఇలా అంది: "అదే విధంగా, 80 మంది జాతీయ కార్యవర్గ సభ్యులలో 12 మంది మహిళలను నామినేట్ చేయడం సెక్షన్ 20 ప్రకారం తప్పనిసరి. కానీ వివిధ స్థాయిలలో ఈ రిజర్వేషన్ పరిమాణం మొత్తంగా 12% నుండి 15% వరకు మాత్రమే ఉంటుంది. దీనిని 33% వరకు పెంచాలని జాతీయ అధ్యక్షుడు ఆకాంక్షించారు. రిజర్వేషన్‌లో ఈ పెంపు కేవలం ఆమోదయోగ్యమే కాదు, అత్యవసరం కూడా అని కమిటీ భావిస్తోంది."**

పార్టీ సంస్థాగత పదవులలో మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం ఇవ్వాలని బిజెపి నియమావళి స్పష్టం చేస్తున్నా పార్టీ అధ్యక్ష పదవులు, ప్రధాన కార్యదర్శి పదవులు వంటి కీలకమైన కార్యనిర్వాహక పదవులకు ఈ నియమం వర్తింపదు. కేవలం కార్యవర్గ సభ్యులకు మాత్రమే వర్తిస్తుంది. ఈ మధ్య కాలంలో కార్యవర్గంలో వందల సంఖ్యలో సభ్యులు ఉంటున్నారు. వాటి సమావేశాలు చాలా అరుదుగా జరుగుతున్నాయి. దానితో ఆ పదవులు అలంకార ప్రాయంగా మారిపోతున్నాయి.

**తెలుగు రాష్ట్రాల నుండి కేంద్ర మంత్రివర్గంలో ఐదుగురు ఉన్నప్పటికీ వారిలో మహిళలు ఎవ్వరూ లేరు. బిజెపి చరిత్రలో మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌కు ఓ మహిళగా డి పురందేశ్వరిని పార్టీ అధ్యక్షురాలిగా నియమించారు. కానీ ఆమెను పూర్తికాలం ఆ పదవిలో ఉండనీయలేదు. రెండు రాష్ట్రాలలో బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలలో మహిళలు ఎవ్వరూ లేరు. రాజ్యసభ సభ్యులలో మహిళలు లేరు. లోక్ సభ సభ్యులలో డీకే అరుణ, పురందేశ్వరి మాత్రమే ఉన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఇప్పటికే గవర్నర్లుగా ఐదుగురికి అవకాశం ఇచ్చారు. వారిలో ఒక్కరు కూడా మహిళా లేకపోవడం గమనార్హం.**

గతంలో విజయరాజే సింధియా, సుష్మా స్వరాజ్, ఉమా భారతి, వసుంధర రాజే వంటి పార్టీలో, ప్రజలలో విస్తృతంగా పనిచేసిన మహిళా నాయకులు బీజేపీలో అన్ని స్థాయిలలో ఉండేవారు. వారు నేరుగా ఎన్నికలలో పోటీచేసి గెలుపొందేవారు. కానీ, ప్రస్తుతం అటువంటి మహిళా నాయకులు బీజేపీలో దాదాపుగా కనుమరుగయ్యారు. కేంద్ర మంత్రివర్గంలో పేరొందిన మహిళా నాయకురాలిగా నిర్మలా సీతారామన్ ఒక్కరే కనిపిస్తారు. కానీ ఆమె ఏనాడూ ఎన్నికలలో పోటీచేయలేదు. ప్రజల మధ్య పనిచేసిన అనుభవం కూడా ఆమెకు లేదు.

**మహిళా సాధికారికత అంటే వారికి నిర్ణయాధికారం భాగస్వామ్యం కల్పించాలి. పరిపాలన నిర్వహణలో క్రియాశీలత అవకాశం ఇవ్వాలి. సంస్థాగత వ్యవహారాలలో ప్రాధాన్యత ఇవ్వాలి. అదేమీ లేకుండా అలంకార ప్రాయమైన పదవులకు పరిమితం చేయడం ద్వారా మహిళలకు కిరీటాలు సమర్పిస్తున్నామని ప్రచారం చేసుకోవడం వల్లన ప్రయోజనం ఉండదు. ఈ జాగురత నేడు మహిళా నాయకులలో పెరుగుతూ ఉండడంతో వారి ఆకాంక్షలను ఏవిధంగా నెరవేర్చే ప్రయత్నం బీజేపీ నాయకత్వం చేస్తుందో...కాలమే చెప్పాలి..!**



## బీసీ బిడ్డల విద్యకు 'వసతి' దన్ను

### పెనుకొండకు కొత్తగా 3 బీసీ హాస్టళ్లు మంజూరు

### బీసీ బిడ్డలకు ఉన్నత విద్యే లక్ష్యం : మంత్రి సవిత

**పెనుకొండ, మే 8 :** బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఎస్.సవిత నేతృత్వంలో బీసీ బిడ్డలకు విద్యతో పాటు ఆరోగ్య భద్రత, నాణ్యమైన ఆహారం అందిస్తోంది. ప్రభుత్వమందించిన ప్రోత్సాహంతో ఇటీవల విడుదలైన టెన్త్, ఇంటర్ ఫలితాల్లో బీసీ బిడ్డలు అత్యున్నతమైన ఫలితాలు సాధించడమే ఇందుకు నిదర్శనం. ఈ నేపథ్యంలో, శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజక వర్గంలో వెనుకబడిన తరగతి విద్యార్థులందరికీ విద్య అందేలా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నియోజక వర్గంలో కొత్తగా మూడు బీసీ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పరిగి, రొద్దం, సోమందేపల్లిలో ఏర్పాటు చేయబోయే ఈ బీసీ హాస్టళ్లను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించడానికి ఇప్పటికే చర్యలు చేపట్టింది. పరిగి, రొద్దంలో బాలికల హాస్టళ్లను, సోమందేపల్లిలో బాలుర హాస్టల్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మూడు హాస్టళ్ల నిర్వహణకు హెచ్‌డబ్ల్యూవోల ను(వార్డెన్లు) నియమించే పనిలో జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారులు తలమునకలయ్యారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే హాస్టళ్లలో బీసీ విద్యార్థులు చేరేలా అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం శ్రీ సత్యసాయి జిల్లాలో 61 బీసీ హాస్టళ్లు ఉన్నాయి. పెనుకొండ నియోజ వర్గంలో నాలుగు బీసీ హాస్టళ్లు ఉన్నాయి. వాటిలో రెండు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు కాగా, మరో రెండు ప్రీ మెట్రిక్ హాస్టళ్లు. ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేయబోయే మూడు హాస్టళ్లను కలిపి జిల్లాలో హాస్టళ్ల సంఖ్య 64కు చేరుకోనుంది.

## రేణిగుంట-అగర్తలా మధ్య పార్సిల్ కార్గో ఎక్స్‌ప్రెస్ ప్రారంభం



**రేణిగుంట మే 8 :** దక్షిణ మధ్య రైల్వేలోని గుంతకల్లు డివిజన్ రేణిగుంట–నిశ్చింతపూర్(అగర్తలా) మధ్య పార్సిల్ కార్గో ఎక్స్‌ప్రెస్ సేవలను ప్రారంభించింది. తొలి సర్వీసు మే 7న రేణిగుంట రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమైంది. ఈ సేవ ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు, ఎఫ్ఎంసీజీ వస్తువులు మరియు పారిశ్రామిక ఉత్పత్తులను సుదూర ప్రాంతాలకు వేగంగా, తక్కువ ఖర్చుతో రవాణా చేయనున్నారు.రాయలసీమ ప్రాంతంలో వ్యవసాయ ఉత్పత్తుల సాగు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు, వ్యాపారులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు ఈ సేవను ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. తొలి సర్వీసులో పోకచెక్కలు, ఆల్ అవుట్ రీఫిల్స్, అగరుబత్తీలు, చాక్లెట్లు తదితర గృహ వినియోగ వస్తువులను రవాణా చేశారు. భవిష్యత్తులో మిరపకాయలు, ఎంఆర్ఎఫ్ టైర్లు, ఐటీసీ, క్యాడ్‌బరీ, కిమ్బెర్లీ క్లార్క్, ఎనర్జైఫ్, పెర్ఫెట్టి ఉత్పత్తులను కూడా ఈ మార్గంలో రవాణా చేసే అవకాశం ఉందని రైల్వే అధికారులు పేర్కొన్నారు. ఆరు సంవత్సరాల ఒప్పంద కాలంలో సుమారు రూ.54 కోట్ల ఆదాయం లభిస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రత్యేక కార్గో రైలు దక్షిణ భారతదేశాన్ని కోల్‌కతా, సిల్చర్, గువాహటి, అగర్తలా వంటి ప్రధాన వాణిజ్య కేంద్రాలతో అనుసంధానిస్తూ దేశవ్యాప్తంగా సరుకు రవాణాకు కొత్త ఊతాన్ని ఇవ్వనుంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ గుంతకల్లు డివిజన్ బృందాన్ని అభినందిస్తూ, ఈ సేవ సరుకు రవాణా వ్యాపార అభివృద్ధికి కీలక ముందడుగని పేర్కొన్నారు.






సంపాదకీయం

# మెజారిటీ లేకపోవడం గవర్నర్ తప్పా?

## రాజ్యాంగం తెలియని విమర్శలపై విశ్లేషణ

## గవర్నర్ పరిధి.. రాజ్యాంగ విధి

## హంగ్ వేళ హార్స్ ట్రేడింగ్‌కు అడ్డుకట్టే లక్ష్యం

## టీవీకే అధినేత విజయ్‌కు 'మ్యాజిక్ ఫిగర్' సవాల్

## సర్కారియా కమిషన్ సిఫారసుల మాటేమిటి?

**రాజ్యాంగం, ప్రజాస్వామ్య ప్రక్రియలు, చట్టసభల పనితీరుపై కనీస అవగాహన లేకుండా విమర్శలు చేయడం రాజకీయ ఫ్యాషన్ అయిపోయింది. ముఖ్యంగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత అక్కడ నెలకొన్న 'హంగ్' (ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ రాని స్థితి) నేపథ్యంలో గవర్నర్ విశ్వనాథ్ కర్లేకర్ తీరుపై కొందరు సినిమా నటులు, ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయి. 234 స్థానాలున్న అసెంబ్లీలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే ఉండాల్సిన కనీస బలం (మ్యాజిక్ ఫిగర్) 118. కానీ, అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 స్థానాల వద్దే ఆగిపోయింది. ఈ క్రమంలో గవర్నర్ మద్దతు లేఖలు కోరడంలో తప్పు పట్టాల్సిన అవసరమేముంది?**

### అతిపెద్ద పార్టీ అంటే అధికారం కాదు

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 ప్రకారం ముఖ్యమంత్రిని గవర్నర్ నియమిస్తారు. అయితే, హంగ్ ఏర్పడినప్పుడు ఎవరిని పిలవాలన్నది గవర్నర్ 'విచక్షణాధికారం' మీద ఆధారపడి ఉంటుంది. సర్కారియా కమిషన్ సిఫారసుల ప్రకారం.. ముందుగా ఎన్నికల పూర్వ కూటమికి, అది లేని పక్షంలో అతిపెద్ద పార్టీకి అవకాశం ఇవ్వవచ్చు. కానీ, కేవలం అతిపెద్ద పార్టీగా గెలిచినంత మాత్రాన ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఎక్కడా రూల్ లేదు. సదరు పార్టీకి సభలో మెజారిటీ నిరూపించుకోగల సభ్యుల మద్దతు ఉందని గవర్నర్ సంతృప్తి చెందాలి. 108 సీట్లు ఉన్న విజయ్, మిగిలిన 10 మంది ఎమ్మెల్యేల మద్దతు లేఖలను సమర్పించకుండానే గవర్నర్‌పై ఒత్తిడి తీసుకురావడం అప్రజాస్వామికం.

### హార్స్ ట్రేడింగ్‌కు చెక్ పెట్టేందుకేనా?

ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాక బలాన్ని నిరూపించుకోవడానికి రెండు వారాల సమయం కోరడంలోనే అసలు మెలిక ఉంది. అధికారం చేతిలోకి వచ్చాక ఇతర పార్టీల ఎమ్మెల్యేలను 'కొనుగోలు' చేయడం భారత రాజకీయంలో కొత్తేమీ కాదు. గతంలో గోవా, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇలాంటి పరిణామాల వల్ల ప్రజాస్వామ్యం అపహాస్యమైంది. అటువంటి దుష్ట సంప్రదాయాలకు తావు ఇవ్వకుండా, ముందే మద్దతు లేఖలు కోరడం ద్వారా గవర్నర్ రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తున్నారు. దీనిని బీజేపీ అజెండాగా చిత్రీకరించడం ప్రకాష్ రాజ్, విశాల్ వంటి వారి అజ్ఞానానికి నిదర్శనం తప్ప మరొకటి కాదు.

### బిహార్ 2005 పాఠాలు

గతంలో బిహార్‌లో 2005 ఎన్నికల తర్వాత ఏ పార్టీకీ మెజారిటీ రాని పరిస్థితుల్లో అప్పటి గవర్నర్ బూటాసింగ్ అసెంబ్లీని రద్దు చేయడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రస్తుతం తమిళనాడులో డీఎంకే కూటమి (73), అన్నాడీఎంకే కూటమి (53) తమలో తాము భీష్మించుకుని కూర్చోవడం వల్ల ప్రతిష్టంభన ఏర్పడింది. వీరంతా కలిస్తే 121 సీట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు, లేదా ఎవరైనా విజయ్‌కు మద్దతు ప్రకటించాల్సి ఉంటుంది.

**రాజకీయాల్లోకి రావడం ఎవరైనా చేయవచ్చు, కానీ రాజ్యాంగ నిబంధనలు తెలుసుకోవడం కనీస బాధ్యత. డబ్బు, మందబలంతో గెలవవచ్చు కానీ, చట్టసభలను నడపడం కేవలం అంకెలాట మీద మాత్రమే ఆధారపడి ఉండదు. ఇప్పటికైనా టీవీకే అధినేత విజయ్ విమర్శలపై దృష్టి పెట్టకుండా, తనకు అవసరమైన మద్దతు లేఖలను సమీకరించి గవర్నర్‌కు సమర్పించడమే ఉత్తమ మార్గం. అప్పుడే ఈ రాజకీయ ప్రతిష్టంభనకు తెరపడుతుంది.**

# బెంగాల్ రాజకీయాల్లో బీజేపీ శకం

- రాష్ట్ర సీఎంగా సువేందు అధికారి
- శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ
- నేడు సీఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం
- ప్రధాని మోడీ, అమిత్ షా, తదితరులు హాజరు





**కోల్‌కతా, మే 8:** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఉదయం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత బహుశా అగ్నిమిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమచారం. తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీపూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపూర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006–09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయీ (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాయీ మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు. సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సమీకరించి సెజ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది. దానికి వ్యతిరేకంగా తృణమూల్ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. వాటిని సువేందు ముందుండి నడిపించారు. నందిగ్రామ్ ఉద్యమం విజయవంతం కావడంతో.. జంగల్ మహల్ (పశ్చిమ మేదినీపూర్, పురూలియా, బాంకురా జిల్లాలు) ప్రాంతానికి తృణమూల్ ఇంఛార్జిగా సువేందును మమత నియమించారు. మమతకు అత్యంత సన్నిహిత నేతల్లో ఒకరిగా ఎదిగారు. సువేందు 2009లో తమ్లుక్ స్థానం లోక్‌సభ ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2016లో నందిగ్రామ్ ఎమ్మెల్యేగా విజయం సాధించి.. మమత సర్కారులో మంత్రి పదవి చేపట్టారు. తృణమూల్ వ్యవస్థాపక సభ్యుడైన ముకుల్ రాయ్ 2017లో పార్టీని వీడారు. అప్పటి నుంచి తృణమూల్‌లో సువేందు ప్రభావం మరింత పెరిగింది. పార్టీలో మమత తర్వాత నంబర్–2 ఈయనేనని అంతా అనుకున్నారు. అయితే క్రమంగా పరిస్థితులు మారిపోయాయి. మమత తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి పార్టీలో అధిక ప్రాధాన్యమివ్వడం, ఆయనకే పార్టీ పగ్గాలు అప్పగించేలా కనిపించడం సువేందుకు రుచించలేదు. అప్పటికే శారదా కుంభకోణంలో ఆరోపణలు రావడంతో కొంత ఉక్కిరిబిక్కిరయ్యారు. దీంతో 2020 చివర్లో అనూహ్యంగా తృణమూల్‌ను వీడి భాజపాలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరఫున నందిగ్రామ్ నుంచి బరిలోకి దిగిన సువేందు.. మమతను ఓడించారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతను మరోసారి ఓడించి, ఇప్పుడు ఏకంగా బెంగాల్ సీఎంగా బాధ్యతలు చేపట్టడానికి సిద్ధమయ్యారు.

# కేరళం సీఎం రేసులో కేసీ వేణుగోపాల్



### పార్టీ అధ్యక్షుడికి పరిశీలకుల నివేదిక

**న్యూఢిల్లీ, మే 8:** కేరళంలో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి విజయం సాధించడంతో ముఖ్యమంత్రి ఎంపికకు కసరత్తు జరుగుతోంది. ఈ రేసులో లోక్‌సభ ఎంపీ కేసీ వేణుగోపాల్ ముందున్నారని తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్‌లు తమ నివేదికను పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు సమర్పించినట్టు పార్టీ వర్గాలు శుక్రవారంనాడు తెలిపాయి. పార్టీకి ఎన్నికైన ఎమ్మెల్యేలు, కూటమి భాగస్వాములు, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని పార్టీ తుది నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. సీఎం అభ్యర్థుల రేసులో కేసీ వేణుగోపాల్‌తో పాటు గత అసెంబ్లీలో విపక్ష నేత వీడి సతీశన్, వెటన్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాల పోటీ పడ్డారు. అయితే పార్టీ అధిష్టానానికి అత్యంత విశ్వసనీయుడిగా పేరున్న 63 ఏళ్ల కేసీ వేణుగోపాల్ ముందు వరుసలో ఉన్నట్టు చెబుతున్నారు. ఆయనను తదుపరి సీఎంగా అధిష్టానం ప్రకటిస్తే ఎంపీ స్థానానికి ఆయన రాజీనామా చేయాల్సి ఉంటుంది. కాగా, కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగానే వేణుగోపాల్ అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించారు. యూడీఎఫ్ విజయానికి నిజమైన వ్యూహకర్త ఆయనేనని, ఆయనను నాయకన్, హీరో అని చిత్రీకరిస్తూ పార్టీ కార్యాలయం వెలుపల పోస్టర్లు కూడా వెలిసాయి.

# హంటావైరస్‌తో భారత్‌కు ముప్పు లేదు

- ఎన్ఐవీ భరోసా
- ఎలుకలు ఉన్న ప్రాంతాల పట్ల జాగ్రత్త అవసరం
- మరిన్ని కేసులు వచ్చే ఛాన్స్ ఉందన్న డబ్ల్యూహెచ్‌వో

**న్యూఢిల్లీ/పుణె, మే 8:** ఎంవీ హిండియస్ అనే క్రూజ్ నౌకలో హంటావైరస్ వెలుగుచూడటం, అందులో ఇద్దరు భారతీయులు ఉండటంతో దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్న ఆందోళనలపై నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవీ) స్పష్టతనిచ్చింది. ఈ వైరస్ వల్ల భారత్‌కు తక్షణ ముప్పు ఏమీ లేదని ఎన్ఐవీ డైరెక్టర్ నవీన్ కుమార్ వెల్లడించారు. ఈ వైరస్ అక్కడక్కడ కనిపిస్తున్నప్పటికీ, ఇది సామూహికంగా వ్యాప్తి చెందుతుందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవని ఆయన స్పష్టం చేశారు. హంటావైరస్ గురించి నవీన్ కుమార్ వివరిస్తూ.. ఇది కొవిడ్ లేదా ఇన్‌ఫ్లుయెంజా వంటి వైరస్ కాదని పేర్కొన్నారు. ఆసియా, ఐరోపా దేశాల్లో కనిపించే ఈ రకం వైరస్‌లు మానవుల నుంచి మానవులకు సంక్రమించడం చాలా అరుదని చెప్పారు. కేవలం దక్షిణ అమెరికాలో కనిపించే 'ఆండెస్' వంటి కొన్ని జాతుల్లో మాత్రమే మానవుల మధ్య వ్యాప్తి జరిగినట్లు రికార్డులు ఉన్నాయని తెలిపారు. ఈ వైరస్ సోకిన ఒకటి నుంచి ఐదు వారాల తర్వాత లక్షణాలు బయటపడతాయని, ప్రాథమికంగా ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. దేశంలో ఇటువంటి వైరస్‌లను గుర్తించేందుకు సరిపడా ల్యాబ్ సౌకర్యాలు ఉన్నాయని ఎన్ఐవీ తెలిపింది. ముఖ్యంగా నౌకలు, గిడ్డంగులు, స్టోరేజీ కేంద్రాలు, గాలి ప్రసరణ తక్కువగా ఉండే ప్రదేశాల్లో పనిచేసే వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించింది. ఎలుకలు ఎక్కువగా ఉండే ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరించారు.

### డబ్ల్యూహెచ్‌వో అంచనా

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనోమ్ స్పందిస్తూ.. హంటావైరస్ వల్ల ప్రజారోగ్యానికి కలిగే ముప్పు ప్రస్తుతానికి తక్కువగానే ఉన్నట్లు అంచనా వేస్తున్నామన్నారు. అయితే వైరస్ పొదిగే కాలం ఎక్కువగా ఉన్నందున భవిష్యత్తులో మరిన్ని కేసులు నమోదయ్యే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి మరియా వాన్ మాట్లాడుతూ, ఈ వైరస్ వ్యాప్తిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.






# తమిళనాడులో విజయ్‌కు లైన్ క్లియర్

## సంఖ్యా బలం రెడీ

**చెన్నై:** తమిళనాడులో టీవీకే ప్రభుత్వం ఏర్పాటుపై తలెత్తిన ఉత్కంఠకు తెరపడనుంది. తగినంత సంఖ్యాబలంతో గవర్నర్ ఆర్వీ ఆర్లేకర్‌ను మరోసారి విజయ్ కలుసుకోనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. వీసీకే, సీపీఎం, సీపీఎం పార్టీలు టీవీకేకు మద్దతు ప్రకటించాయని, మద్దతు లేఖలు తీసుకుని గవర్నర్‌ను కలుస్తారని ఆ వర్గాలు వెల్లడించాయి. బుధ, గురువారాల్లో గవర్నర్‌ను విజయ్ కలిశారు. అయితే సంఖ్యాబలంతో రావాలని గవ్నరర్ సూచించడంతో టీవీకే ప్రభుత్వం ఏర్పాటులో జాప్యం తలెత్తింది. టీవీకే బలంపరంగా చూస్తే ఆ పార్టీకి విజయ్ గెలిచిన రెండు నియోజకవర్గాలతో సహా 108 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు టీవీకేకు మద్దతు ప్రకటించడంతో ఆ బలం 113కు చేరింది. టీవీకే బలనిరూపణకు మరో ఆరు సీట్లు అవసరం. టీవీకే భవితవ్యాన్ని నిర్దేశించే బలం వీసీకే, సీపీఐ, సీపీఎం చేతుల్లో ఉంది. వీసీకే–2, సీపీఐ–2, సీపీఎం–2 సీట్లు గెలుచుకున్నాయి. ఈ పార్టీలు టీవీకేతో జతకడితే సింపుల్ మెజారిటీతో టీవీకే ప్రభుత్వం ఏర్పాటు సాధ్యమవుతోంది. ఈ నేపథ్యంలో సీపీఐ వర్కింగ్ కమిటీ, సీపీఎం రాష్ట్ర కమిటీ టీవీకేకు మద్దతు ప్రకటించినట్టు తెలుస్తోంది. వీసీకేకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా మద్దతు ప్రకటించినట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఇందుకు సంబంధించిన ఈ మూడు పార్టీలు తుది ప్రకటన చేయనున్నాయి.

**సంఖ్యా బలం ఇలా..**

| | |
|---|---|
| టీవీకే | : 107 |
| కాంగ్రెస్ | : 5 |
| సీపీఐ | : 2 |
| సీపీఎం | : 2 |
| వీసీకే | : 2 |

### శనివారం 11 గంటలకు ప్రమాణస్వీకారం

తమిళనాడులో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన విజయ్ సారథ్యంలోని టీవీకే (౧ఎఖ) ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగగమైంది. మెజారిటీకి అవసరమైన సంఖ్యాబలంతో గవర్నర్ ఆర్వీ అర్లేకర్‌ను విజయ్ రాజ్‌భవన్‌లో శుక్రవారం సాయంత్రం కలిసారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖను ఆయనకు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందా కోరారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించారు. మరోవైపు కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. శనివారం మధ్యాహ్నం 11 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు.



# కిడ్నీ రోగులకు అండగా ప్రభుత్వం

## రాష్ట్రంలో కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి, మే 8:** రాష్ట్రంలో కిడ్నీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. శుక్రవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రైవేట్ ఏజెన్సీకి టెండర్ ద్వారా వీటి నిర్వహణ చేపడతాయని తెలిపారు. ఇప్పటికే కూటమి పాలనలో 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. అదనపు డయాలసిస్ కేంద్రాలతో కలిపి మొత్తం 73 కిడ్నీ సమస్యతో ఇబ్బంది పడుతున్నవారికి అందుబాటులోకి వచ్చాయని మంత్రి సత్యకుమార్ వివరించారు. 'ప్రైమ్ మినిస్టర్ నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం' కింద రాష్ట్రంలోని సెకండరీ ఆసుపత్రుల్లో 61 కేంద్రాలు నడుస్తున్నాయని వివరించారు. వీటికి అదనంగా ఈ 12 కేంద్రాలు వస్తున్నాయని తెలిపారు. కొత్త కేంద్రాల రాకతో దూర ప్రాంతాలకు వెళ్లి రక్త శుద్ధి చేయించుకునే రోగులకు అవస్థలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సేవలు పూర్తిగా ఉచితమని తెలిపారు. ఈ కేంద్రాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ఐదేళ్లకు కలిపి సుమారు రూ.30 కోట్ల వరకు ఖర్చు చేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ వివరించారు. ఇక ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 2,721పైగా డయాలసిస్ మిషన్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 985 మిషన్లు, నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 1,736 డయాలసిస్ మిషన్లు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 21,504 మంది కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు ఉన్నారు.


# ఆర్డీవో కార్యాలయం వద్ద రైతు కిడ్నాప్ కలకలం

## భూ వివాదం నేపథ్యంలో దుండగుల దాడి

## ఇన్నోవా వాహనంలో అపహరణ

## చాకచక్యంగా రైతును రక్షించిన పోలీసులు

**శ్రీ సత్యసాయి జిల్లా, మే 8 :** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం ఆర్డీవో కార్యాలయం వద్ద శుక్రవారం పట్టపగలే కిడ్నాప్ ఘటన కలకలం రేపింది. భూ వివాదం నేపథ్యంలో ఓ రైతును దుండగులు బలవంతంగా కారులో ఎక్కించుకుని అపహరించారు. పోలీసులు వెంటనే స్పందించి నిందితులను పట్టుకుని బాధిత రైతును సురక్షితంగా రక్షించారు. ముదిగుబ్బ మండలం కమ్మవారిపల్లి గ్రామానికి చెందిన నారాయణ అనే రైతు భూ వివాదం కేసు విచారణ కోసం ధర్మవరం ఆర్డీవో కార్యాలయానికి వచ్చారు. గ్రామంలోని ఓ పొలాన్ని గతంలో కందాల నారాయణ అనే వ్యక్తి ఆయనకు విక్రయించినట్లు సమాచారం. అయితే ఆ భూమిలో తనకూ వాటా ఉందంటూ కందాల నారాయణ కుమారుడు రవీంద్ర ఇటీవల ఆర్డీవో కోర్టును ఆశ్రయించాడు. ఈ కేసు విచారణ జరుగుతున్న సమయంలోనే రవీంద్ర, అతని అనుచరులు ఆర్డీవో కార్యాలయం వద్దకు వచ్చి నారాయణను బలవంతంగా ఇన్నోవా వాహనంలో ఎక్కించుకుని తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ధర్మవరం ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అప్రమత్తమై రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ధర్మవరం నుంచి మామిళ్లపల్లి మీదుగా ఎన్ఎస్ గేట్, రామగిరి వైపు వెళ్తున్న ఇన్నోవా వాహనాన్ని పోలీసులు గుర్తించారు. రామగిరి–ధర్మవరం పోలీసులు సంయుక్తంగా వాహనాన్ని అడ్డగించి రైతు నారాయణను సురక్షితంగా రక్షించారు. అపహరణకు పాల్పడిన రవీంద్రతో పాటు అతని అనుచరులను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం వారిని పోలీసులు విచారిస్తున్నారు. ఈ సందర్భంగా బాధితుడు నారాయణ మాట్లాడుతూ.. “ఇంతకు ముందు కూడా దాదాపు పది సార్లు ఇలాగే చేశారు. కారులో కత్తులు కూడా ఉన్నాయి. నాపై దాడి చేసి గాయపరిచారు. ఎన్నో ఏళ్లుగా ఈ భూ వివాదం కొనసాగుతోంది. అధికారులు దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి” అని వాపోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రభుత్వ కార్యాలయం వద్దే కిడ్నాప్ జరగడం భద్రతాపరమైన అంశాలపై చర్చకు దారితీసింది.



# గవర్నెన్స్‌లో 'స్పీడ్' పెరగాలి

మొదటి పేజీ తరువాయి




ప్రజలకు సేవలందించే విషయంలో, మరింత మెరుగైన పాలనకు కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలన్నారు. క్లియరెన్స్ రోజుల వ్యవధి నుంచి గంటల వ్యవధిలోకి రావడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. క్లియరెన్స్‌లో వేగంగా ఉన్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, సెక్రటరీలను సీఎం అభినందించారు. పెద్దమొత్తంలో ఫైళ్ల వచ్చినా సరాసరి 10 గంటల వ్యవధిలో డిస్పోజ్ చేసిన సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎం అభినందనలు తెలిపారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలన్నారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉంటే ఎంత టైమ్ వృధా అవుతుందో ఆలోచించాలని అన్నారు. ఇప్పటికే 29 లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చామని.. 90 శాతం ప్రభుత్వ సేవలు వాట్సాప్‌లో అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. డిసెంబర్ నాటికి అన్ని సేవలను వాట్సాప్‌లో అందించేలా చూడాలని ఆదేశించారు. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సాప్ వినియోగాన్ని వివరించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. పిడుగుల హెచ్చరికలను జారీ చేయటంలో ఇంకా పర్ఫెక్షన్ రావాలన్నారు. తుఫాన్ల హెచ్చరికల సమయంలో నేరుగా మొబైళ్లకే మెసేజ్‌లు పంపించాలని తెలిపారు. తుఫాన్ల హెచ్చరికలను స్వర్ణ గ్రామ, వార్డుల ద్వారా కూడా పంపించాలని అన్నారు. సీవీడ్ సాగుపై తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు దృష్టి సారించాలని సూచించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలన్నారు. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సాప్ వినియోగాన్ని వివరించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు.

# బుడగజంగాలకు 'ఎస్సీ'లతో సమానంగా సంక్షేమం!

## ఆగస్టు 15న 2.50 లక్షల ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాలు

## కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు

అమరావతి, మే 8: ఎస్సీలకు కలిగే ప్రతి లబ్దిని బుడగ జంగాలకు వర్తింప చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు జరగాలని సీఎం ఆదేశించారు. డిసెంబర్ నాటికల్లా మరో 2.38 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు జరగాలన్నారు. 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సమావేశంలో వివిధ సంక్షేమ శాఖలు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, హౌసింగ్ వంటి అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలు, ఇళ్ల పట్టాల పంపిణీ, క్రమబద్ధీకరణ వంటి అంశాలపై కలెక్టర్ల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2 లక్షల మందికి ఇంటి జాగాలు అవసరం అవుతాయని అంచనా వేసినట్లు సీఎం తెలిపారు. 3 సెంట్లు గ్రామాలు, 2 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉందన్నారు. లబ్దిదారులు అంగీకరిస్తే.. ప్రస్తుతం ఉన్న వారికి అదే లే అవుట్లల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సూచించారు. ఇబ్బందులు లేని చోట భూసేకరణ, సమీకరణతో ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములు, కొండ ప్రాంతాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ఇళ్ల క్రమబద్ధీకరణలో ఏమైనా ఇబ్బందులు వస్తే కేబినెట్‌కు పంపాలని... ఆమోదిస్తామన్నారు. ఇళ్ల క్రమబద్ధీకరణ పూర్తి చేయగలిగితే.. విజయవాడలో 60 వేల మందికి, విశాఖలో 30 వేల మందికి లబ్ది చేకూరుతుందని తెలిపారు. గుంటూరులో 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలనే డిమాండ్ ఉందని.. దీనిపై కేంద్రంతో మాట్లాడతామన్నారు. కేంద్రం నుంచి అనుమతులు వచ్చేలోపు ఉద్యోగాలు మినహా ఎస్సీలకు వర్తింప చేసే ప్రతి ప్రయోజనాన్ని బుడ గజంగాలకు వర్తించేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో బీసీ కులాల వెనుకబాటుతనం అధ్యయనం చేయడానికి ఓ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో తగిన రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. బీసీ హాస్టళ్లల్లో ఆర్వో యూనిట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని.. హాస్టళ్లకు మరమ్మతులు చేపట్టామని తెలిపారు. ముస్లిం జనాభా ఉన్న చోట 175 నియోజకవర్గాల్లోనూ రూరల్ ఆటోనగర్‌లు ఏర్పాటు చేస్తే ఓ పారిశ్రామికవాడ సిద్ధం అవుతుందని అన్నారు. వక్ఫ్ బోర్డు స్థలాల్లో ఈ పారిశ్రామికవాడలను మైనారిటీల కోసమే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. లైవ్ లీ హుడ్ హబ్‌లుగా వీటిని అభివృద్ధి చేయాలని సూచించారు. జలధార, పశుగ్రాసం సహా వివిధ కార్యక్రమాలను కేంద్ర పథకాలతో ఇంటిగ్రేట్ చేసి అమలు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# రాయలసీమ కాదు.. రాయల్ సీమ

## రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకపై ఎక్స్‌లో బాబు పోస్ట్




**అమరావతి, మే 8:** ఏపీకి ప్రపంచ ప్రఖ్యాత ఐకానిక్ మోటార్ సైకిల్ బ్రాండ్ 'రాయల్ ఎన్‌ఫీల్డ్' రాబోతోంది. తిరుపతిలో రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'రాయలసీమ ఇప్పుడు రాయల్‌సీమ' అనే టైటిల్‌తో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఉన్న ఫొటోను సీఎం చంద్రబాబు షేర్ చేశారు. ఈ ఫొటోకి 'రాయలసీమకు దూసుకువస్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్' అంటూ క్యాప్షన్ పెట్టారు. రెండు రోజుల క్రితం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ).. రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ పరిశ్రమకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ కోసం సత్యవేడు పరిధిలోని వన్నెలూరు, రాళ్లకుప్పం గ్రామాల్లో సుమారు 267 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 5,000 మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. గురువారం జరిగిన కలెక్టర్ల సమావేశంలోనూ ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రావడంపై సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. కాలేజీ రోజుల్లో బు÷–లలెట్ బండి నడిపిన సంగతులను సీఎం గుర్తుచేసుకున్నారు. 'కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేశా.. ఇప్పుడు ఆ సంస్థను ఏపీకి తెచ్చాం' అంటూ ఆనాటి జ్ఞాపకాలను చంద్రబాబు పంచుకున్నారు.

# పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఉన్నత స్థాయి సమావేశం

## తిరుపతి వంటి ఆధ్యాత్మిక నగరాలపై ప్రత్యేక సమీక్ష

## మెప్మాకు 15.69 కోట్లు మంజూరు

**తిరుపతి, మే 8 :** పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ అధ్యయన పర్యటనలో భాగంగా నేడు తిరుపతిలో ని తాజ్ హోటల్ నందు ఉన్నత స్థాయి సమావేశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించబడింది. హౌసింగ్, అర్బన్ అఫైర్స్ స్థాయి సంఘం అధ్యయన పర్యటనలో భాగంగా నేడు తిరుపతిలో కీలక సమావేశాలు, అనౌపచారిక చర్చలు నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖకు చెందిన పథకాల అమలు మరియు పురోగతిపై సమీక్ష చేపట్టనున్నారు. ముఖ్యంగా అమృత్,అమృత్ 2.0, స్వచ్ఛ భారత్ మిషన్ – – అర్బన్, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, పిఎం స్వనిధి,అర్బన్ ఛాలెంజ్ ఫండ్, పిఎం ఈ – బస్ సేవ, కార్యక్రమాలపై చర్చలు జరగనున్నాయి. అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్స్ పనితీరు, నిర్వహణ అంశాలను సమీక్షించనున్నారు. సి పీ డబ్ల్యు డి, ఎన్ పి సి సి, హెచ్ యు డి సి వో, సంస్థల పనితీరు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిలో వాటి పాత్రపై చర్చించనున్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మరియు ఇతర పట్టణ స్థానిక సంస్థల మానవ వనరుల సామర్థ్యం, ఆదాయ వనరుల సమీకరణ, బడ్జెట్ నిర్వహణ అంశాలపై ప్రత్యేక సమీక్ష జరగనుంది. తిరుపతి వంటి వారసత్వ మరియు ఆధ్యాత్మిక నగరాల స్థిరమైన పట్టణాభివృద్ధి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్లమ్ పునర్వ్యవస్థీకరణ, పునరావాస కార్యక్రమాల అమలు తదితర అంశాలపై కూడా చర్చలు నిర్వహించనున్నారు. ఈ అధ్యయన పర్యటన ద్వారా




తిరుపతి నగరాభివృద్ధి, పట్టణ పరిపాలన బలోపేతం, మౌలిక వసతుల విస్తరణకు దోహదపడే కీలక సూచనలు వెలువడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అనంతరం మెప్మా వారి ఆధ్వర్యంలో 3,752 మంది వీధి వ్యాపారుల లబ్ధిదారులకు మొదటి, రెండో, మూడో విడతల కింద రూ.15.69 కోట్లు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, కేంద్ర హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం, లోక్ సభ చైర్మన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, లోక్ సభ మెంబర్లు, ఎస్. సురేష్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం ఏ అండ్ యు డి, కరుణ ఎండి మెప్మా, బి అనిల్ కుమార్ రెడ్డి ఐఏఎస్ ఎండి స్వచ్ఛ్ ఆంధ్ర, ఎండి ఏపీ టిడ్కో, ప్రభాకర్ ఈ ఎన్ సి పబ్లిక్ హెల్త్,తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు మున్సిపల్ కమిషనర్ శారద, టిటిడి ఈవో రవిచంద్ర, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సచివాలయంపై డ్రోన్ కలకలం

## సోషల్ మీడియా ప్రచారంపై సర్కార్ సీరియస్

**అమరావతి, మే 8:** రాజధాని అమరావతిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా కలెక్టర్ల సదస్సు జరుగుతున్న సమయంలో.. సచివాలయంపై డ్రోన్ కలకలం అంటూ కొందరు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకుంది. శాంతిభద్రతల దృష్ట్యా కీలకమైన సమయంలో ఇలాంటి పుకార్లు పుట్టించడం వెనుక కుట్ర కోణం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. విజయవాడలోని సచివాలయంలో కలెక్టర్ల సదస్సు జరుగుతోంది. ఈ క్రమంలోనే ఆకాశంలో కనిపించిన ఓ విమానాన్ని.. డ్రోన్‌గా చిత్రీకరిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు కలకలం రేపాయి. కలెక్టర్ల సదస్సు జరుగుతున్న వేళ భద్రతా వైఫల్యం జరిగిందంటూ విమర్శలు చేసే ప్రయత్నం చేశారు. అయితే, పోలీసుల విచారణలో అసలు నిజం బయటపడింది. ఢిల్లీ నుంచి విజయవాడ వస్తున్న ంఎ2903 విమానాన్ని చూపించి.. అది డ్రోన్ అంటూ తప్పుడు ప్రచారం చేశారని పోలీసులు నిర్ధారించారు. సదరు విమానం నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే ల్యాండింగ్ కోసం ఆ మార్గంలో ప్రయాణించిందని అధికారులు స్పష్టం చేశారు.



# తలసేమియా వ్యాధిపై అవగాహన సదస్సు

## ■ డాక్టర్ అన్నపూర్ణ .జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్



**సమయం న్యూస్ గజ్వేల్ మే 08 :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కేంద్ర జిల్లా ఆసుపత్రి నందు ఈరోజు ప్రపంచ తలసేమియా దినోత్సవశీ (వరల్డ్ తలసేమియా -డే) సందర్భంగా తలసేమియా వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ గారు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ హిమోగ్లోబిన్ తయారు చేసే కారణాలలో జన్యు మార్పుల వల్ల తలసేమియా వస్తుందని హిమోగ్లోబిన్ అనేది ఎర్ర రక్త కణాలలో ఉండే ఒక ప్రోటీన్ ఇది శరీరం అంతా ఆక్సిజన్ అందిస్తుంది. జన్యు మార్పుల వల్ల మేనరికం వల్ల తల్లిదండ్రుల నుండి పిల్లలకు సంక్రమిస్తుంది హిమోగ్లోబిన్ అణువులు అల్ప బీట చైన్ అని పిలవబడే ప్రోటీన్ గోలుసుతో తయారు అవుతుందని అన్నారు హిమోగ్లోబిన్ ఉండే ఎర్ర రక్త కణాల ఉత్పత్తి నిలిచిపోవడానికితలసేమియా వ్యాధి అంటారని బిడ్డకు జన్మనిచ్చే వారి వల్ల ఈ ప్రాణాంతక వ్యాధి సక్రమిస్తుందన్నారు. జన్యు వాహకాలైన తల్లిదండ్రులకు తలసేమియా మైనర్ జన్మించే బిడ్డలు పాతిక శాతం మంది పుట్టుకతోనే వ్యాధి కేసులు అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్(వీసీచీ) డాక్టర్ మీనా మాట్లాడుతూ తల సేమియా అనేది పుట్టుకతో వచ్చే జన్యుపరమైన అసాధారణత హిమోగ్లోబిన్ ఎర్ర రక్త కణాల ఘనత ద్వారా వర్గీకరింపబడుతుందని తలసేమియా దీర్ఘకాలిక వ్యాధి దీనికి జీవిత కాలం పర్యవేక్షణ చికిత్స అవసరమన్నారు ఎముకల మజ్జ అనేది ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి చేసి ఎముకలకు కణజాలాలను సూచిస్తుంది ఎర్ర రక్త కణాలు తెల్ల రక్త కణాలు ప్లేట్లెట్స్ తల సేమియాలు ఎముకల మధ్య సరిపడా ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి తగ్గిస్తుంది ఫలితంగా రక్తహీనత ఏర్పడుతుం దన్నారు. తలసేమియా వల్ల పాలిపోయిన చర్మము, అసాధారణమైన వక్రబుద్ధి, నెమ్మదిగా ఎదుగుదల, బొడ్డువాపు, అంటువ్యాధుల బారిన పడతారని కంటిలోని తెలుపు పసుపు వర్ణంగా మారుతుందని తల మరియు ముఖం యొక్క అసాధారణంగా వెడల్పుగా ఉండే ఎముకలు ఎముకలు మజ్జ ఎక్కువగా విస్తరించడం వల్ల సంభవిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం. శ్రీనివాస్. జనరల్ మెడిసిన్ డాక్టర్ సుమన్ ఆర్ ఎం ఓస్ డాక్టర్ శ్రీధర్. డాక్టర్ ప్రణీత,హెడ్ నర్స్ ఉమా , రోజులిన్, ,నర్సింగ్ ఆఫీసర్స్ షబానా,సప్న, షాహిని, నజీర్ ,కవిత, ఉజ్మ, రేఖ, ఎక్రే టెక్నీషియన్ అయేషా మమత,హెడ్ నర్స్ రమేషు రచన జీవన సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి ,హెడ్ నర్సెస్ ఉమామహేశ్వరి వకుళాదేవి, నిర్మల పుష్ప , హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్ ఈసీజీ టెక్నీషియన్ రాజు, ఆరోగ్యశ్రీ సురేందర్ , సంతోష్ పారామెడికల్ సిబ్బంది, శానిటరీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంలో చేసినారు.

# రాష్ట్రంలో తొలి సోలార్ ప్రాజెక్ట్‌ను ఆదర్శంగా నిలపాలి

## ■ మహిళలు ఆర్థికంగా ఎదగాలి: కలెక్టర్ దివాకర టిఎస్

**ఎర్రుపాలెం, మే 8( సమయం న్యూస్). :** ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ఎర్రు-పాలెం మండలం రాజుపాలెంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద నిర్మిస్తున్న ఒక మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. సోలార్ ప్లాంట్ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్లాంట్ నిర్వహణపై మహిళా సంఘాలకు పూర్తి శిక్షణ ఇవ్వాలని సూచించారు. రీడింగ్స్ నమోదు, రిజిస్టర్ల నిర్వహణ, రోజువారీ పనులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మహిళా సమాఖ్యలు ఆదాయం పొందడంతో పాటు ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు .అనంతరం ఎర్రుపాలెంలోని ఇందిరా మహిళా డెయిరీని కలెక్టర్ సందర్శించారు. పాల సేకరణ, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. పాల ఉత్పత్తిని పెంచి, వెన్న, మజ్జిగ, పెరుగు, నెయ్యి, స్వీట్స్ వంటి ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ ద్వారా డెయిరీని లాభదాయకంగా నడపాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్డీవో కొండపల్లి శ్రీరామ్, రెడ్కో జిల్లా మేనేజర్ పి. అజయ్ కుమార్, ఏపిడి జయశ్రీ, ఏడిఏ విజయచందర్, తహసీల్దారు ఉషాశారద, ఏఎంసీ చైర్మన్ బండారు నర్సింహారావు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## ■ రైతులు ఆందోళన చెందవద్దు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

## ■ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి, మే 08( సమయం న్యూస్) :** అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జోగిపేట మార్కెట్ యార్డుతో పాటు చౌటుకూరు మండలం కొర్పోల్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హమాలీలు, లారీలు, టార్పాలిన్ కవర్లు, గోనె సంచుల లభ్యత, ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ షీట్ల జనరేషన్, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు, రైతుల ఖాతాల్లో జమ చేసిన చెల్లింపుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, అవసరమైన మేరకు హమాలీలు, లారీలు సమకూర్చాలని ఆదేశించారు. అకాల వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మొత్తం 233 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం అంబదాస్, డీఆర్డీవో పీడీ జ్యోతి, డీసీఓ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడీ ప్రసాద్, తహసీల్దారులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రైతు వారోత్సవాలకు విశేష స్పందన



**హైదరాబాద్: మే08( సమయం న్యూస్). :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 4 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖల సమన్వయంతో రైతులకు శాస్త్రీయ సాగు, ఆధునిక సాంకేతికత, మార్కెటింగ్, యాంత్రీకరణ, పశుసంవర్ధక, మత్స్య, నీటిపారుదల అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. మే 4న వికారాబాద్ జిల్లా తాండూరులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా 'టీజీ ఆర్గానిక్స్' మొబైల్ యాప్‌ను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 14,565 మట్టి నమూనాలు సేకరించి, 20,734 మట్టి విశ్లేషణ పత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో 1,32,423 మంది రైతులు పాల్గొన్నారు. మే 5న హనుమకొండలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ ఆధ్వర్యంలో మెగా రైతు మేళా నిర్వహించారు. ఆయిల్‌పామ్, నూనె గింజలు, పప్పుధాన్యాలు, బిందు సేద్యం, నీటి పొదుపు సాంకేతికతలపై రైతులకు శిక్షణ ఇచ్చారు. మే 6న పంట రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు, సహకార సంఘాల సేవలు, గోదాముల సదు-పాయాలు, కనీస మద్దతు ధర, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో 12,779 మంది రైతులు పాల్గొన్నారు. మే 7న ఆధునిక వ్యవసాయ యంత్రాలు, డ్రోన్ సాంకేతికత ప్రదర్శనలు నిర్వహించగా, 45,901 మంది రైతులు హాజరయ్యారు. 1,344 వ్యవసాయ యంత్రాలను ప్రదర్శించగా, 370 మంది రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పీఎం కుసుమ్ పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్లు, సబ్సిడీలపై కూడా అవగాహన కల్పించారు. మే 8న పశుసంవర్ధక, మత్స్య, నీటిపారుదల శాఖల ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశాలు నిర్వహించారు. వేసవిలో పశువుల సంరక్షణ, పచ్చిగడ్డి సాగు, చేపల ఉత్పత్తి, చెరువుల నిర్వహణ, కాలువల మరమ్మతులపై అధికారులు రైతులకు సూచనలు చేశారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని, అధిక ఆదాయం ఇచ్చే ఆయిల్‌పామ్, పప్పుధాన్యాలు, కూరగాయలు, పూల పంటల సాగుపై దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న, జొన్న పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి అండగా నిలుస్తుందని తెలిపారు. మే 9న నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో చెరువుల కంపచెట్లు, గుర్రపు డెక్క తొలగింపు, సమతుల్య నీటి వినియోగంపై అవగాహన కార్యక్రమాలతో రైతు వారోత్సవాలు ముగియనున్నాయి. రైతుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించి, సాగు ఖర్చులు తగ్గించి, దిగుబడులు, ఆదాయాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి తెలిపారు.

# గుర్తింపు కార్డులు, మరియు నియామక పత్రాలు అందజేసిన..బొంరస్ పేట తాహసిల్దార్ పద్మావతి



**బొంరస్ పేట మండలం, మే,08(సమయం న్యూస్) :** బొంరస్ పేట మండల కేంద్రంలో, సెన్సెస్ - 2027 ఛార్జ్ ఆఫీసర్,తహసిల్దార్ పద్మావతి జనాభా గణనకు సంబంధించి సూపర్వైజర్లకు ,ఎన్నిరేటర్లకు సంబంధించిన గుర్తింపు కార్డులు ,మరియు నియామక పత్రాలను బోంరాస్ పేట్ కార్యాలయంలో అందజేశారు. వారు మాట్లాడుతూ... ఈనెల 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇండ్ల గణన, కుటుంబాల గుర్తింపు ఎక్కడ పొరపాట్లు చేయకుండా, సమన్వయంతో, విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ సూపర్వైజర్లు మర్పల్లి రవీందర్,కే .ప్రశాంత్ కుమార్ ,భవాని టీచర్ మరియు ఎన్యుమరేటర్సు శ్రీ ప్రియ ,అనిల్ కుమార్.... కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా... ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేర్చడం జరిగింది-డీఎఫ్ఓ రహ్మాన్.



**నారాయణపేట, మే,08(సమయం న్యూస్) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేర్చడం జరిగిందని డీఎఫ్ఓ రహ్మాన్ తెలిపారు. శుక్రవారం నారాయణపేట సింగారం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి రిటైర్డ్ డి డి ఎఫ్ జిల్లా అధ్యక్షులు జిల్లా ఉద్యానవనాధికారి జిల్లా వ్యవసాయ అధికారి ఇతర ప్రజాప్రతినిధులు ఎఫ్పీఎస్ సభ్యులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించేలా చర్యలు తీసుకోవాలి. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ డి వేణుగోపాల్ జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సాయిబాబా వ్యవసాయాధికారి జాన్ సుధాకర్ డి ఎఫ్ సి ఎస్ చైర్మన్ కాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు....


# లారీ బోల్తా


## ■ తప్పిన పెను ప్రమాదం.





**రాయపోల్, మే 8:** మండల కేంద్రం రాయపోల్ గ్రామ శివారులో నూతన భవనం కేజీబీవీ పాఠశాల సమీపంలో గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కట్టెల లారీ బోల్తా పడింది. దౌల్తాబాద్ మండలం హైమద్‌నగర్ నుంచి గజ్వేల్ వైపు వెళ్తున్న లారీని డ్రైవర్ మద్యం మత్తులో నిర్లక్ష్యంగా నడపడంతో అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. రోడ్డుపక్కకు వెళ్లిన లారీ టైరు మట్టిలో దిగబడటంతో సమీపంలోని విద్యుత్ స్థంభాన్ని ఢీకొట్టింది. దొంతో విద్యుత్ స్థంభం విరిగిపోగా,రాయపోల్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సుమారు 5 గ్రామాలకు 3 గంటల పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అర్ధరాత్రి సమయంలో విద్యుత్ లేక చీకటిలో గ్రామాలు మునిగిపోయాయి. అసలే ఎండాకాలం ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు,విద్యుత్ లేక మరింతగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దోమల తీవ్రత పెరగడంతో ప్రజలు నిద్రలేక అలమటించారు. కొందరు బయటకు వచ్చి గాలి పీల్చుకుంటూ గడిపారు. చిన్నారులు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. లారీలో నీలగిరి కట్టెల లోడుతో ఉండగా, ప్రమాదం తీవ్రంగా కనిపించినప్పటికీ అందులో ఉన్న వారికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఘటనపై సమాచారం అందుకున్న అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు.





**హైదరాబాద్:-** రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని తెలంగాణ రాష్ట్ర డిజిపీ సి.వి. ఆనంద్ శుక్రవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. మంత్రి గారు కూడా శాలువా కప్పి సి.వి. ఆనంద్ గారిని అభినందించారు. పోలీసింగ్‌లో రాష్ట్రం ఉన్నత శిఖరాలను చేరుకునేలా కృషి చేయాలని మంత్రి శ్రీనివాసరెడ్డి అభిలషించారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు



**రాయపోల్, మే 8:** రాయపోల్ ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు సంబంధించి అభ్యర్థుల ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీనివాస్,ఎంపివో శివకుమార్ ఆధ్వర్యం లో నిర్వహించారు.రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను పిలిపించి వారి అర్హతలు, వ్యాపార ప్రణాళికలు, ఆర్థిక పరిస్థితులను అధికారులు పరిశీలించారు.వివిధ యూనిట్లు 5 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు,2 ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాలు,1 సోలార్ మోటార్,2 పాలు ఇచ్చే పశువులకు సంబంధించిన రుణాల కోసం మొత్తం 68 మంది దరఖాస్తు చేసుకోగా, అందులో 55 మంది ఇంటర్వ్యూకు హాజరైనట్లు అధికారులు తెలిపారు.అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రుణాలు మంజూరు చేయనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని ఆయన అభ్యర్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బాలయ్య, సంబంధిత సిబ్బంది యువతి,యువకులు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజ కార్యక్రమంలో పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపిన...

యాలాల మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి సతీమణి సరిత రెడ్డి



**యాలాల మండలం, మే,08(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రంలోని గోవింద్రా పెట్ గ్రామములో సకారం లాలు నూతన ఇందిరమ్మ ఇల్లు శుక్రవారం గృహప్రవేశ కార్యక్రమంలో పేరి రాజేందర్ రెడ్డి సతీమణి సరిత రెడ్డి, గ్రామ సర్పంచ్ సీ. హెచ్ శివయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య, గడ్డం రాములు గౌడ్,మ్యాదరి వేణు,బాలు,ఎల్లమ్మ,గోవిందమ్మ తమ సొంతింటి కళను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి, యాలాల మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు

## యంగ్ ఇండియా గురుకుల పనులు షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలి

■ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**ఖమ్మం/బోనకల్, ఏప్రిల్ 8( సమయం న్యూస్).** బోనకల్ మండలం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. నిర్మాణ పనుల నాణ్యత, భవనాల నమూనా మ్యాప్‌లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.లింక్ రోడ్లు, అంతర్గత రహదారులు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాల్లో ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ఈ గురుకులాలను నిర్మిస్తోందని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

## వింటున్యూయేషన్

నాంపల్లి హజ్ హౌజ్ లో హజ్ యాత్రికుల బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం

ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హాజరైన మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, ఎమ్మెల్సీ మీర్జా రియాజ్, TGMREIS ప్రెసిడెంట్ ఫహీముద్దీన్ ఖురేషి, హజ్ కమిటీ చైర్మన్ గులామ్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, TGMFC చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఉర్దూ అకాడమీ ప్రెసిడెంట్ తాహెర్ బిల్ హమద్, తదితరులు.

# ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మత్స్యకారులకు అవగాహన సదస్సు

**సంగారెడ్డి, మే 08( సమయ్దం న్యూస్)** (ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో రైతు వారోత్సవంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, మత్స్యశాఖ అధికారులు హాజరయ్యారు.ఈ సదస్సు లో చెరువులలో కలుపు మొక్కల నివారణ, చేపలకు వచ్చే వివిధ రకాల వ్యాధుల నియంత్రణ, అధిక మత్స్య ఉత్పత్తి సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై మత్స్యకారులకు అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి మత్స్యకారులకు వివరించారు. మత్స్యకారులకు అందిస్తున్న ప్రమాద భీమా పథకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ ముత్తప్ప మాట్లాడుతూ చేపలకు వచ్చే వ్యాధులు, వాటి నివారణ పద్ధతులపై విపులంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం వెంకయ్య, జిల్లా మత్స్యకారుల సంఘం పర్సన్ ఇన్ చార్జ్




గున్నాల నర్సింగ్ రావు, జిల్లా మత్స్య డైరెక్టర్లు వెంకటేశం (బొంతపల్లి), చాపల హనుమంతు (సదాశివపేట్), బెస్త లాలప్ప (నాగన్‌పల్లి), నాగరాజు (జోగిపేట్), మత్స్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పశుసంరక్షణతో రైతులకు అదనపు ఆదాయం

సమగ్ర పశు సేవలు -- పశు చికిత్స మరియు అవగాహన శిబిరంలో మండల పశువైద్య అధికారి పాండియన్






**సంగారెడ్డి సమయం న్యూస్ మే 08:-**ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలం ఇటికేపల్లి గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ సమగ్ర పశు సేవలు, పశు చికిత్స మరియు అవగాహన శిబిరంలోఈ సందర్భంగా మండల పశువైద్య అధికారి మాట్లాడుతూ గ్రామంలో పశుసంపద అధికంగా ఉండటం ఆనందంగా ఉందని, పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచడంలో పశుసంపద కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.పశువుల ఆరోగ్య పరిరక్షణ, డివార్మింగ్, టీకాలు, పశుగ్రాస నిర్వహణ, సంతానోత్పత్తి సేవలు, పాల ఉత్పత్తి పెంపు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని డాక్టర్ పీజీ ఎస్ పాండియన్ పశుసంవర్ధక శాఖ అధికారులు గ్రామస్థాయిలో రైతులకు మరింత చేరువై సేవలు అందించాలని సూచించారు.పశువుల చికిత్సలు, శస్త్రచికిత్సల కోసం అవసరమైన టేబుళ్లు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరగా నిర్వహిస్తున్నామని, ప్రజలు తమ సమస్యలను అక్కడ తెలియజేసి పరిష్కారం పొందవచ్చని డాక్టర్ తెలిపారుఈ సందర్భంగా పలువురు రైతులకు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేశారు. శిబిరంలో పశువులకు డివార్మింగ్ మందులు వేయడంతో పాటు పశు సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అధికారులు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి పాండియన్ , దేవి దాస్, మరియు. మైనుద్దీన్ గోపాలమిత్ర బాబన్న గ్రామ రైతులు, పాడి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చేపల పెంపకంపై మత్స్యకారులకు అవగాహన సదస్సు

**మహబూబ్‌నగర్, మే 8( సమయం న్యూస్) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మత్స్యకార సహకార సంఘాల సభ్యులకు చేపల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు.చెరువుల్లో కలుపు మొక్కల నివారణ, నీటి నాణ్యత, చేపల వ్యాధుల నిర్వహణ, ఉత్పత్తి పెంపు వంటి అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతులు, నాణ్యమైన చేప పిల్లల వినియోగం, మిశ్రమ చేపల పెంపకం, కేజ్ కల్చర్ ద్వారా అధిక దిగుబడి, ఆదాయం పొందవచ్చని వివరించారు. చేపలలో వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే మత్స్యశాఖ అధికారులను సంప్రదించాలని జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకురాలు రాధా రోహిణి సూచించారు. అనంతరం మత్స్యకారుల సంక్షేమ పథకాలపై కరపత్రాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో జి. శ్రీనివాస్, బి. వెంకటేష్, కె. వేణుగోపాల్, శాస్త్రవేత్తలు జి. గణేష్, శేఖర్, జి. గంగారాం, మత్స్యశాఖ సిబ్బంది, మత్స్యకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

-- త్వరగా గృహ ప్రవేశాలు నిర్వహించాలి

కామారెడ్డి మే08( సమయం న్యూస్)

జిల్లాలో నిర్మాణంలో ఉన్న కామారెడ్డి మండలం లింగపూర్ గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పురోగతిని, పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన కలెక్టర్, మిగిలిన పనులను వేగవంతం చేసి లబ్ధిదారులకు త్వరితగతిన గృహ ప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని, లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం



చేయడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.అలాగే నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్దేశించిన గడువులోగా ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# మత్స్యకారులు ఆదాయ వనరులను పెంచుకోవాలి

- సంచార చేపల విక్రయ వాహనాన్ని లబ్ధిదారునికి అందచేత
- సంఘాలు సమిష్టిగా కృషి చేయాలి.
- ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్.



**హైదరాబాద్ మే08( సమయం న్యూస్) :** మత్స్య కారుల సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకారులకు శిక్షణ, అవగాహన కార్యక్రమంలో తెలంగాణ మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ మత్స్యకారులు ఆదాయ వనరులను మరింతగా పెంచుకోవాలని, ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజు కార్యక్రమంలో భాగంగా మత్స్య సంపద, మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టటం సంతోషదాయకమని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి మత్స్య సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సంఘాలు సమిష్టిగా ఉంటూ ప్రతి ఒక్కరికి అండగా నిలవాలని అలాగే మత్స్య వ్యాపారులు హోల్ సేల్ , రి టె ల్ రంగాలను మరింతగా పెంచుకోవాలని సూచించారు. తెలంగాణలో చేపల ఉత్పత్తి రోజురోజుకు మరింతగా పెరుగుతుందని చేపలు తినటం వలన సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఈ సందర్భంగా అన్నారు. అలాగే కులవృత్తిని తప్పక సాగించాలని ఆదాయ వనరులు మరింతగా పెంచుకోవాలని అన్నారు. ఇలాంటి శిక్షణ, అవగాహన కార్యక్రమాలను మత్స్య కారులు, సహకార సంఘాలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళా వ్యాపారులకు వ్యాపార రంగంలో మోపెడ్స్ అందించటం జరిగిందని , సంఘాలను బలోపేతం చేయటంలో వారి యొక్క అనుభవాలను పరిగణలోకి తీసుకొని సంఘాల కృషికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో ఐదు లక్షల సభ్యత్వాలు ఉన్నాయని తెలంగాణలో మత్స్య సంపద గణనీయంగా పెంచేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మత్స్యకారులకు ఆదాయ వనరులు, మార్కెటింగ్ విధానం, చేపల పెంపకం, చేపల ఉత్పత్తులు, అలాగే ప్రభుత్వ పథకాలు అమలు తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణను కల్పిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా వివరించారు. తెలంగాణలో జీవ నదులు, రిజర్వాయిలు, అలాగే చెరువులు అద్భుతంగా ఉన్నాయని మత్స్య సంపద ను పెంచేందుకు సంఘాలు ప్రత్యేక కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం బాలమ్మ అనే లబ్ధిదారునికి రూ. 10 లక్షల విలువగల సంచార చేపల విక్రయ వాహనాన్ని అలాగే సంఘాల సభ్యులకు సర్టిఫికెట్లను ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జితేందర్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ రజిని, సంక్షేమ అధికారులు ప్రవీణ్ కుమార్, కోటాజీ, ప్రొఫెసర్లు, సంఘాల సభ్యులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన--2027 విజయవంతానికి ప్రజలు భాగస్వాములు కావాలి

**జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన జనగణన అధికారి కె. హైమావతి**




**సిద్ధి పేట మే08(సమయం న్యూస్) :** జనగణన--2027 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా ప్రజలు చురుకుగా భాగస్వాములు కావాలని, ప్రభుత్వం కల్పించిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ప్రధాన జనగణన అధికారి కె. హైమావతి సూచించారు. జనగణన--2027పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రత్యేక ప్రచార వాహనాన్ని శుక్రవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ పథకాల రూపకల్పన, వనరుల పంపిణీ వంటి కీలక అంశాలకు జనగణన ఆధారంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రచార వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ప్రచార వాహనం ద్వారా సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో 20 రోజులపాటు పర్యటిస్తూ పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు జనగణన ప్రాముఖ్యతను వివరిస్తారని తెలిపారు జనాభా లెక్కల నమోదు ప్రక్రియలో ప్రతి కుటుంబం తమ పూర్తి వివరాలను ఖచ్చితంగా అందించడం అత్యంత అవసరమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్‌కు ఈ నెల 10వ తేదీ వరకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్ల ద్వారా సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు జనగణన అవసరం, ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సాంస్కృతిక సారథి కళాకారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ రవికుమార్, కలెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్, డీపీఆర్ఓ కార్యాలయ సిబ్బంది రాంబాబు పాల్గొన్నారు. అలాగే సాంస్కృతిక సారథి కళాకారులు కళాంజలి రాజేష్, వెంకటాపురం రవి, డప్పుబాబు, కొమ్ము రవి, ఎల్లం, రవి, తిరుమలేష్, భార్గవి, క్రాంతి తదితరులు హాజరయ్యారు.

# స్వీయ గణనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- ఈ నెల 10 వరకే అవకాశం.
- జిల్లా కలెక్టర్ సీ. హెచ్.ప్రియాంక ఐఏఎస్



**నారాయణపేట, మే,08(సమయం న్యూస్) :** జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవాలని, అభివృద్ధికి మూలమైన జన గణనలో పాల్గొనాలని ఎవరికి వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేలా అందుబాటులోకి తెచ్చిన ఆన్ లైన్ వెబ్ సైట్ https://se.census.gov.in ద్వారా తమ వివరాలను నమోదు చేసుకావాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. జన గణన ప్రక్రియను సులభంగా, సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ స్వీయ గణన (ఐఅస్త్రఙ్మ్రీ ౯వశ్రీట-జుఅబఎవతీఢ్అశీఅ) విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఆన్లైన్ ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను వెబ్ పోర్టల్ లో కానీ , మొబైల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు స్వీయ నమోదు చేసుకోవచ్చని సూచించారు. జన గణనకు సంబంధించిన సమాచారాన్ని 15 నిమిషాల వ్యవధిలో పూర్తి చేసుకోవచ్చని అన్నారు. వివరాలు నమోదు చేసిన అనంతరం ప్రత్యేకమైన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి (౧జు×ఐ) జారీ చేయబడుతుందని తెలిపారు. ప్రభుత్వంచే నియమించబడిన ఫీల్డ్ ఎన్యుమరేటర్లు మే 11 నుంచి జూన్ 09వ తేదీ మధ్యకాలంలో క్షేత్రస్థాయిలో ఇంటికి వచ్చిన సమయంలో వారికి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి నెంబర్ తెలియజేయాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను ప్రస్తుతం ఆన్లైన్ పోర్టల్ ద్వారా స్వీయ నమోదు చేసుకుంటే, ధృవీకరణ సమయంలో వారు ఇంట్లో భౌతికంగా ఉండాల్సిన అవసరం ఉండదని, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సమాచారాన్ని సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి ద్వారా ఎన్యూమరేటర్ పరిశీలించి ధృవీకరిస్తారని అన్నారు. దీనివల్ల ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో ఉండే వారు, విద్యార్థులు, వలస కార్మికులు, ప్రయాణాల్లో ఉన్న ప్రజలు కూడా జనగణనలో వివరాలు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు.అయితే, స్వీయ గణనలో ఖచ్చితమైన చిరునామా, సరైన వివరాలు నమోదు చేయాలని, వీటి ఆధారంగానే ఎన్యూమరేటర్లను నియమించడం జరుగుతుందన్నారు. జనగణన ప్రక్రియలో సాంకేతికతను వినియోగించి సమగ్రతను పెంచడం, ప్రతి పౌరుడి వివరాలు జన గణనలో చేరేలా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ స్వీయ గణన ప్రక్రియను జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా కల్పించారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎంతగానో దోహదపడే జన గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, జిల్లాలో ఈ ప్రక్రియ విజయవంతం అయ్యేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# మట్టి ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా విధాన సంప్రదింపుల కార్యశాల

**హైదరాబాద్ మే08( సమయం న్యూస్). :** హైదరాబాద్‌లోని ఐకార్--క్రిడాలో గురువారం భారత్ మట్టి ఆరోగ్య విధానంపై సంప్రదింపుల కార్యశాల నిర్వహించారు. దేశ ఆహార భద్రత, వాతావరణ స్థిరత్వం, రైతుల జీవనోపాధి, ప్రజారోగ్యానికి కీలకమైన మట్టిని పరిరక్షించి, పునరుద్ధరించి, సుస్థిరంగా ఉంచే లక్ష్యంతో ఈ కార్యక్రమం జరిగింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, రైతులు, పరిశ్రమల ప్రతినిధులు సహా సుమారు 110 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ వి.కె. సింగ్ మాట్లాడుతూ, రైతాంగానికి ఉపయోగపడే సూచనలు, సిఫార్సులు రూపొందించేందుకు ఈ కార్యశాల మంచి వేదికగా నిలిచిందన్నారు. డాక్టర్ ఎ.కె. నాయక్ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో సులభంగా అమలు చేయగల సమర్థవంతమైన విధానాలు అవసరమని పేర్కొన్నారు.మట్టి ఆరోగ్య సమస్యలు, సంప్రదాయ జ్ఞానం, ప్రోత్సాహకాలు, కొనసాగుతున్న పథకాలతో అనుసంధానం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించారు.

# జనగణన స్వీయ గణనకు మే 10 వరకు అవకాశం

**మహబూబ్ నగర్ మే 08( సమయం న్యూస్). :** జనగణన 2027లో భాగంగా స్వీయ గణనకు ఈ నెల 10 వరకు మాత్రమే అవకాశం ఉందని జి. మమత తెలిపారు. ప్రతి కుటుంబం మొబైల్ ఫోన్ ద్వారా ఇంటి నుంచే 16 భాషల్లో సులభంగా స్వీయ గణన పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.స్వీయ గణనపై అవగాహన కల్పించేందుకు మహబూబ్ నగర్‌లో "జనగణన నడక" నిర్వహించారు. మే 11 నుంచి ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి గృహాల లెక్కింపు, జనాభా వివరాల నమోదు చేపడతారని అధికారులు తెలిపారు.

# లింగాపూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం



**కామారెడ్డి మే08( సమయం న్యూస్) :** కామారెడ్డి జిల్లా లింగాపూర్ గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిబిరంలో 20 గేదెలకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 16 పశువులకు సాధారణ వైద్య సేవలు అందించగా, 23 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. రైతులకు పశు సంరక్షణపై అవగాహన కల్పించారు. పాడి రైతులు ప్రభుత్వ ఉచిత పశు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి మే08( సమయం న్యూస్) :** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం పరిశీలించారు.

ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేసి, నిరంతర పర్యవేక్షణ కొనసాగించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా గోదాం పరిసర ప్రాంతాల భద్రత, రికార్డుల నిర్వహణ, సీలింగ్ ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించారు.

# లింగ సమానత్వంపై నీతి ఆయోగ్ కార్యశాల

**న్యూఢిల్లీ, మే 8( సమయం న్యూస్) :** నీతి ఆయోగ్ రాష్ట్ర సహాయ మిషన్ ఆధ్వర్యంలో ఐఐఎం అహ్మదాబాద్, గేట్స్ ఫౌండేషన్, గుజరాత్ ప్రభుత్వ భాగస్వామ్యంతో సుస్థిర అభివృద్ధి లక్ష్యం--5 లింగ సమానత్వంపై కార్యశాల నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి ౨ఐ+-5 రాష్ట్ర, జిల్లా నివేదికలను విడుదల చేశారు. మహిళల ఆధ్వర్యంలోని అభివృద్ధిని వేగవంతం చేయడానికి నాణ్యమైన డేటా, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, సమయపాలిత మూల్యాంకనాలు అవసరమని ఆమె పేర్కొన్నారు.కార్యశాలలో మహిళల ఆర్థిక సాధికారత, సామాజిక సాధికారత, జిల్లా స్థాయి పర్యవేక్షణ, లింగ ఆధారిత బడ్జెట్, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక చేర్పు, ఉపాధి అవకాశాలపై చర్చించారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా జిల్లాల వారీగా లక్ష్యిత చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని నిపుణులు ప్రస్తావించారు.ఈ నివేదికలు రాష్ట్రాలు, జిల్లాలు స్థానిక సవాళ్లను గుర్తించి, సమర్థవంతమైన విధానాలు రూపొందించేందుకు ఉపయోగపడనున్నాయని నీతి ఆయోగ్ తెలిపింది.

## జవహర్ నవోదయ క్యాంపస్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష



**నిజామాబాద్, మే 08 ( సమయం న్యూస్) :** జక్రాన్ పల్లి మండలం కలిగోట్ లో నెలకొల్పనున్న జవహర్ నవోదయ విద్యాలయ కొత్త క్యాంపస్ భవన నిర్మాణం పనుల పురోగతిపై కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతతో వేగంగా జరిపించాలని, విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జవహర్ నవోదయ ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.జోజి బాబు, డిఈఓ అశోక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆదాయపు పన్ను చట్టం-2025పై అవగాహన




**నిజామాబాద్, మే 08 ( సమయం న్యూస్)** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం ఆదాయపు పన్ను చట్టం-2025పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆదాయపు పన్ను శాఖ సీనియర్ అధికారులు సురేష్, శుభంసింగ్, ఐశ్వర్య తదితరులు విచ్చేసి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు అవగాహన కల్పించారు.సరళీకృత ఆదాయపు పన్ను చట్టం-2025 అమలులోకి వచ్చిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా చేపట్టిన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ప్రారంభ్ -2026 పేరుతో ఇక్కడ కూడా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కొత్త చట్టం 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు గోదాములు సిద్ధం

- జిల్లా కలెక్టర్



**మెదక్ మే,08( సమయం న్యూస్) :** ధాన్యం అన్లోడింగ్ లో సమస్యల నివృత్తి చేయడానికి జిల్లాలో 20,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన రెండు గోదాములు ధాన్యం దిగుమతి కోసం ఇంటర్ మీడియట్ గోదాములు ఏర్పాటు చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు మరియు ధాన్యం మిల్లులకు తరలింపు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతున్నదని, అన్నారు మెదక్ జిల్లా, మెదక్ మండలం లోని ప్యాక్స్ రాయిన్ పల్లి కొనుగోలు కేంద్రంలో 38 మంది రైతుల నుండి 3340 బస్తాలు కొనుగోలు చేసి, 2408 బస్తాలు మిల్లులకు తరలింపు పూర్తి చేయటం జరిగింది అని తెలిపారు. 12 మంది రైతులకు సంబందించిన 746 బస్తాలు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయటం జరిగింది అని, ఇవి త్వరలోనే చెల్లింపు పూర్తి అవుతుందని తెలిపారు.మెదక్ జిల్లా, మెదక్ మండలం లోని ప్యాక్స్ రాజ్ పల్లి కొనుగోలు కేంద్రంలో 195 మంది రైతుల నుండి 15,560 బస్తాలు కొనుగోలు చేసి, 14,020 బస్తాలు మిల్లులకు తరలింపు పూర్తి చేయటం జరిగింది అని తెలిపారు. 180 మంది రైతుల కు సంబందించిన 13,259 బస్తాలు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయటం జరిగింది అని, 130 మంది రైతులకు, 10,857 బస్తాలకు 1.03 కోట్ల చెల్లింపు పూర్తి అయినదని తెలిపారు. ఈరోజు నాటికి 13,532 మంది రైతుల నుండి 67,489.480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి చేసి, 65441.920 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలించటం జరిగిందని అన్నారు.ధాన్యం ఆన్ లోడింగ్ వేగవంతం చేయటం లో భాగంగా జిల్లాలో 20,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన రెండు గోదాములు ధాన్యం దిగుమతి కోసం ఇంటర్ మీడియట్ గోదాములు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. ఇప్పటికీ 5341 రైతులకు నేరుగా వారి అకౌంట్ల యందు 62.87 కోట్ల చెల్లింపులు పూర్తి చేశామని, మిగితా ధాన్యం చెల్లింపు పూర్తి చేయటానికి, ట్యాబ్ ఎంట్రీ ఆన్లైన్ పూర్తి చేయాలని కేంద్రాల ఇంచార్జీలకు తాకు సూచనలు తెలియజేయటం జరిగింది. జిల్లాలో మిల్లుల వద్ద తగినంత హమాలీ లేకపోవటం వల్ల ధాన్యం దిగుమతి ఆలస్యం అవుతుంది అని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి మిల్లు యజమానులకు తగు ఆదేశాలు జారీ చేశామని తెలియజేశారు. ధాన్యం తరలింపు కోసం అదనపు లారీలను సమకూర్చాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.

## మెదక్ ప్రభుత్వ ఐటీఐలో 11న 'ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా'

**మెదక్, మే08( సమయం న్యూస్) :** పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ ( కళాశాల ప్రాంగణంలో ఈ నెల 11.05.2026 (సోమవారం) నాడు "ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా" నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ మరియు కన్వీనర్ గుమ్మకొండ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేళాలో మెదక్ జిల్లాతో పాటు హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుండి పలు ప్రముఖ పరిశ్రమలు, కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నాయి. కావున మెదక్ పట్టణంలోని మరియు జిల్లావ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు, ఐటీఐ ఉత్తీర్ణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పేటలో జనగణనపై అవగాహన వాక్ కార్యక్రమం.

- జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ శ్రీను
- ఈ నెల 10 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశం.
- ఈ నెల 11 నుంచి జిల్లాలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ప్రారంభం.




**నారాయణపేట, మే,08(సమయం న్యూస్) :** జన గణనలో భాగంగా మొట్టమొదటి దశ హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ఈ నెల 11వ తేదీ నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లాలో జరగనుందని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు. జనగణన--2027లో ప్రతి పౌరుడు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునేలా జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జనగణనపై శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి "జనగణన అవగాహన వాక్" ను చేపట్టారు. ముఖ్య అతిథులుగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను హాజరై, జనగణన అవగాహన వాక్ ను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సెల్ఫ్ ఎన్యుమరేషన్ సౌకర్యాన్ని ఈ నెల 10వ తేదీ వరకు తమ వ్యక్తిగత సెల్ ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ద్వారా, ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని, పూర్తయిన తర్వాత ఒక యూనిక్ ఐడీ జనరేట్ అవుతుందని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు. ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడీ చూపిస్తే సరిపోతుందని అన్నారు.ఈ గృహ గణనలో భాగంగా ఎన్యుమరేటర్లు సుమారు 33 ప్రశ్నలు అడుగుతారని, ఇంట్లో మంచినీటి సౌకర్యం, కారు, టీవీ, సెల్ ఫోన్ వంటి పలు కనీస సౌకర్యాల గురించి సమాచారం నమోదు చేస్తారని తెలిపారు.ప్రజలు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను ఆర్టీఐ చట్టం కింద కూడా ఎవరికీ ఇచ్చే అవకాశం ఉండదని తెలిపారు.ఈ హౌస్ లిస్టింగ్ 2027 ఫిబ్రవరిలో జరిగే ప్రధాన జనాభా గణనకు మొదటి దశ అని, ఎన్యుమరేటర్లు అడిగే ప్రశ్నలకు ప్రజలు సరైన సమాధానాలు చెప్పి సహకరించాలని, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ కోరారు.అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఓ కాఘవాహన్, నారాయణ పేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, కౌన్సిలర్లు సత్య రఘుపాల్, కల్పన, సత్యమ్మ, గొల్ల రవి, డీ వై ఎస్.వో వెంకటేష్ శెట్టి, మున్సిపల్ కమిషనర్ శంకర్, జిల్లా అధికారులు,తహసీల్దార్లు,సిబ్బంది,యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మే 10 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశం.

- ఈ నెల 11 నుంచి జిల్లాలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ప్రారంభం.
- జనగణనపై అవగాహనకు వాక్ కార్యక్రమం.
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.




**ములుగు మే08( సమయం న్యూస్) :** జన గణనలో భాగంగా మొట్టమొదటి దశ హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ఈ నెల 11వ తేదీ నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లాలో జరగనుందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.జనగణన--2027లో ప్రతి పౌరుడు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునేలా జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జనగణనపై శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయం వద్ద "జనగణన అవగాహన వాక్" ను చేపట్టారు. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరై, జనగణన అవగాహన వాక్ ను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సెల్ఫ్ ఎన్యుమరేషన్ సౌకర్యాన్ని మే 10వ తేదీ వరకు తమ వ్యక్తిగత సెల్ ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ద్వారా, ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని, పూర్తయిన తర్వాత ఒక యూనిక్ ఐడీ జనరేట్ అవుతుందని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు. ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడీ చూపిస్తే సరిపోతుందని అన్నారు.ఈ గృహ గణనలో భాగంగా ఎన్యుమరేటర్లు సుమారు 33 ప్రశ్నలు అడుగుతారని, ఇంట్లో మంచినీటి సౌకర్యం, కారు, టీవీ, సెల్ ఫోన్ వంటి పలు కనీస సౌకర్యాల గురించి సమాచారం నమోదు చేస్తారని తెలిపారు.ప్రజలు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను ఆర్టీఐ చట్టం కింద కూడా ఎవరికీ ఇచ్చే అవకాశం ఉండదని తెలిపారు.ఈ హౌస్ లిస్టింగ్ 2027 ఫిబ్రవరిలో జరిగే ప్రధాన జనాభా గణనకు మొదటి దశ అని, ఎన్యుమరేటర్లు అడిగే ప్రశ్నలకు ప్రజలు సరైన సమాధానాలు చెప్పి సహకరించాలని, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్.జి,ఆర్డీఓ వెంకటేష్,వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు,తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు,సిబ్బంది,యువత, విద్యార్థులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో పశుపోషణే కీలకం

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ మే08( సమయం న్యూస్) :** గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంలో పశుపోషణ అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రజాపాలన -ప్రగతిప్రణాళికలో భాగంగా శుక్రవారం బేల మండలం సిరిసన్న గ్రామంలో పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర పశు సంవర్ధక చికిత్స, అవగాహన, 'మేలు జాతి దూడల ప్రదర్శన' కార్యక్రమాలకు ఆదిలాబాదు శాసన సభ్యులు పాయల్ శంకర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా కలెక్టర్, సర్పంచ్, అధికారులు గోమాతకు పూజ కార్యక్రమాలు నిర్వహించి, వివిధ జాతుల పశువుల ప్రదర్శనను, మందుల స్టాళ్ళను తిలకించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మేలు జాతి దూడలను శాస్త్రీయ పద్ధతుల్లో పెంచడం ద్వారా పాల దిగుబడి పెరిగి, రైతులకు అధిక లాభాలు వస్తాయన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అందుబాటులో ఉన్న కృత్రిమ గర్భధారణ వంటి ఆధునిక సౌకర్యాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. దూడలు పుట్టినప్పటి నుండి వాటికి సరైన పోషకాహారం, సకాలంలో టీకాలు అందించడం ద్వారా ఆరోగ్యకరమైన పాడి సంపదను పెంపొందించుకోవచ్చని రైతులకు సూచించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాడి రైతులకు అన్ని విధాలా అండగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' (99 రోజుల ప్రణాళిక)లో భాగంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామన్నారు. రైతులకు అవసరమైన మేలు రకం గడ్డి విత్తనాలు, గడ్డి కటింగ్ మిషన్లను ప్రభుత్వం అందిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగ యువత పాడి పరిశ్రమను ఉపాధి మార్గంగా ఎంచుకోవాలని, జిల్లాలోని పాడి రైతుల సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.అంతకుముందు పశువైద్య అధికారులు రైతులకు వివిధ సబ్సిడీ పథకాలు, టీకాల ప్రాధాన్యత



గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఉత్తమంగా పెంచిన ముర్రా గేదె దూడలు, దేశీవాళీ ఆవు దూడల యజమానులకు కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమ తులుగా పాల క్యాన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ జె.డి రామారావ్, జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ స్వామి, బేలా వ్యవసాయ అధికారి సాయి తేజా, బేలా పశువైద్య అధికారి దీప్ రథన్, ఎంపీఓ మహేష్ సర్పంచ్ కాత్యం పొచక్క ,వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు చర్యలు తీసుకోండి.

## జిల్లా కలెక్టర్ కే హైమావతి

**సిద్ధి పేట మే 08 ,( సమయం న్యూస్). :** శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో ఈ వారం మే 11 నుండి 16 వరకు విద్య- ఉపాధి అవకాశాలు నిర్వహణ గూర్చి విద్యా శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో ఈ వారం మే 11 నుండి 16 వరకు విద్య- ఉపాధి అవకాశాలు కార్యక్రమాలను రోజు వారిగా ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పగడ్బందిగా నిర్వహించాలని విద్య శాఖ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం విద్య ఉపాధి అవకాశాలను కల్పించడం మొదటి ప్రాధాన్యతగా తీసుకుందని అమ్మ ఆదర్శ పాఠశాల లో చేపట్టిన పనులు, జూన్-2 నుండి చేపడుతున్న బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు ప్రక్రియ, జయశంకర్ బడి బాట కార్యక్రమం, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్, తల్లిదండ్రులను ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చెయ్యాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ఎక్కువ మొత్తంలో చెరిపించేలా ఒక పండగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారీ శ్రీనివాస్ రెడ్డి, టి జి ఈడబ్ల్యూఐడిసి ఈ ఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## జనగణనపై అవగాహన కల్పించేందుకు భారీ మారథాన్ నిర్వహణ

### జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**నిర్మల్ మే08( సమయం న్యూస్) :**దేశాభివృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిర్మల్ పట్టణంలో భారీ మారథాన్ నిర్వహించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుండి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు నిర్వహించిన ఈ మారథాన్‌ను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, దేశ ప్రగతి, ప్రణాళికాబద్ధ అభివృద్ధికి జనగణన అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రక్రియ అని తెలిపారు. జనాభా లెక్కల ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలు రూపొందించడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల ప్రణాళిక చేపడుతుందని వివరించారు.జనగణన-2027లో భాగంగా ప్రతి పౌరుడు "స్వీయ గణన" (ౡవశ్రీట-జుఅబఎవతీఠ్‌ఱశీఅ) విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకోవాలని కోరారు. అవగాహన లేని వారికి ఇతరులు సహకరించాలని, సాంకేతిక సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, సి పి ఓ జీవరత్నం, డి వై ఎస్పీ ఓ కాంత్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, ఎల్‌డీఎం రామ్ గోపాల్, డీపీఓ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ పీజీ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.




## "నమ్మకానికి మరో పేరు అన్నపూర్ణ గ్యాస్ ఏజెన్సీ"

- అన్నపూర్ణ గ్యాస్ ఏజెన్సీకి 17 ఏళ్ల సేవా వైభవం
- 30 వేల మందికి పైగా వినియోగదారులతో విశ్వాసాన్ని గెలుచుకున్న హెచ్‌పి గ్యాస్ సంస్థ



**జగ్గయ్యపేట, మే 9:**జగ్గయ్యపేట పట్టణంలో ప్రముఖ హెచ్‌పి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌గా కొనసాగుతున్న అన్నపూర్ణ గ్యాస్ ఏజెన్సీ తన 17 ఏళ్ల విజయవంతమైన సేవలను పూర్తి చేసుకుని 18వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. 2009 మే 9న ప్రారంభమైన ఈ సంస్థ, నేటికి 30 వేల మందికి పైగా గృహ వినియోగదారులకు సేవలు అందిస్తూ విశేష గుర్తింపు పొందింది.సంస్థ వ్యవస్థాపకుడు రామ్‌కుమార్ అప్పానా నాయకత్వంలో పారదర్శకత, నిజాయితీ, సమయపాలనతో వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించిందని స్థానిక ప్రజలు తెలిపారు. జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలాల్లోని 60కు పైగా గ్రామాలకు గ్యాస్ సేవలను సమర్థవంతంగా అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.హోటళ్లు, రెస్టారెంట్లు, పరిశ్రమలు, కమర్షియల్ సంస్థలు, ఆలయాలు, కమ్యూనిటీ కిచెన్లు, క్యాటరింగ్ సేవలకు కూడా గ్యాస్ సరఫరా చేస్తూ సంస్థ విస్తృత సేవలను అందిస్తోంది. భద్రత, సమయానికి డెలివరీ, వినియోగదారుల సంతృప్తి లక్ష్యంగా పనిచేస్తున్న సంస్థకు హెచ్‌పిసిఎల్ నుండి పలు ప్రతిభా పురస్కారాలు లభించాయి.ఈ సందర్భంగా రామ్‌కుమార్ అప్పానా మాట్లాడుతూ,"ప్రజల విశ్వాసమే మా బలం. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేస్తాం" అని తెలిపారు.సామాజిక బాధ్యతలో భాగంగా యువతలో నాయకత్వ లక్షణాల అభివృద్ధికి కూడా సంస్థ సహకరిస్తోందని పేర్కొన్నారు."సురక్షితమైన, విశ్వసనీయమైన సేవలతో ముందుకు సాగుతున్న అన్నపూర్ణ గ్యాస్ ఏజెన్సీ స్థానిక ప్రజల ఆదరణతో మరింత అభివృద్ధి చెందుతోంది" అని పలువురు అభినందించారు.

## సింగీతం ఆడబిడ్డ పెళ్లికి సర్పంచ్ ఆడపడుచు కానుక -- ₹5,116



**.రాయికోడ్ సమయం న్యూస్ 0 8** రాయికోడ్ మండల కేంద్రంలోని సింగీతం ఆడబిడ్డ పెళ్లికి సర్పంచ్ ఆడపడుచు కానుక -- ₹5,116గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, సింగీతం గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రావణి నిరంజన్ గారు గ్రామంలోని ఆడబిడ్డల వివాహాలకు "ఆడపడుచు కానుక" పేరుతో ₹5,116/- ఆర్థిక సహాయం అందజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా నేడు సింగీతం గ్రామానికి చెందిన అబ్దుల్ గారి కుమార్తె వివాహానికి హాజరైన సర్పంచ్ శ్రీమతి శ్రావణి నిరంజన్ గారు నూతన వధూవరులను ఆశీర్వదించి, ఆడపడుచు కానుకగా ₹5,116/- అందజేశారు.ఈ కార్యక్రమంలో దీ=ూ నాయకులు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## జనగణనను విజయవంతం చేయాలి.

- జిల్లా కలెక్టర్ సీ. హెచ్ ప్రియాంక ఐఏఎస్



**నారాయణపేట, మే.08(సమయం న్యూస్) :** జనగణనను విజయవంతం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. జనగణన-2027 కు సంబంధించి నిర్వహిస్తున్న స్వీయ గణన, ఇతర అంశాలపై శుక్రవారం హైదరాబాద్ నుంచి డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ భారతి హోళికేరి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణనకు సంబంధించి సూపర్ వైజర్లు, ఎన్నుమరేటర్ లకు ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినందున పకడ్బందీగా సెన్సెస్ ను పూర్తి చేయాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు రెండు రోజులే మిగిలి ఉండడంతో ఆయా జిల్లాలలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా స్వయం సహాయక సంఘాలు, తదితరులు పెద్ద ఎత్తున స్వీయ గణనలో పాలుపంచుకునేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి సంబంధిత అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక మాట్లాడుతూ... జిల్లాలో ఒక్కో గ్రామపంచాయతీ కార్యదర్శికి 100 మందిని స్వీయ గణనలో పాల్గొనేలా లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ గణనకు సంబంధించి సూపర్వైజర్స్, ఎన్నుమరేటర్ లతో ఈనెల 9న సంబంధిత చార్జ్ అధికారులు ఎమ్యూమరేట్స్ తో సమావేశం నిర్వహించి దిశనిర్దేశం చేయాలన్నారు. ఎన్నుమరేటర్ లకు గణనకు అవసరమైన కిట్స్, గుర్తింపు కార్డులను అందజేయాలన్నారు. సెన్సెస్ కు సంబంధించిన హ్యాండ్బుకును క్షుణ్ణంగా చదువుకుని ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా గణనను చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, సిపిఓ ఖాఫూ వాహన్, ఏవో శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొని...రూ.50,000 -/ విరాళం అందజేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**కుల్కచర్ల మండలం, మే.08(సమయం న్యూస్) :** (కుల్కచర్ల) పుట్టపహాడ్ శ్రీఆంజనేయ స్వామి వారి నూతన ఆలయ ప్రతి ష్టాత్మక కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, ఆలయానికి 50,000 రూపాయలు విరాళం అందజేసిన

## ప్రతి ఇంటిని పక్కాగా నమోదు చేయాలి



### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ మే 08( సమయం న్యూస్) :** జిల్లాలో మే 11వ తేదీ నుండి ప్రారంభం కానున్న జనగణన-2027 హౌస్ లిస్టింగ్ (ఇండ్ల జాబితా) ప్రక్రియను ఎటువంటి తప్పులు లేకుండా, అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జనగణన-2027 హౌస్ లిస్టింగ్ (ఇండ్ల జాబితా) ప్రక్రియ, ఇతర అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాట్లాడుతూ, దేశాభివృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియలో ప్రతి ఇల్లు, ప్రతి కుటుంబాన్ని ఖచ్చితంగా నమోదు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జనగణన సన్నాహకాల్లో భాగంగా మే 11 నుండి 13 వరకు మొదటి మూడు రోజుల పాటు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి హెచ్.ఎల్.బి (నూదీ) మ్యాపులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత, జూన్ 9వ తేదీ లోపు జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ఇండ్ల జాబితాను పూర్తి చేయాలని గడువు విధించారు. ఈ సర్వేలో సాంకేతిక పొరపాట్లు జరగకుండా టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయి సిబ్బందికి నిరంతరం దిశానిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా నమోదు చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని, ఇందులో నిర్లక్ష్యం వహించకూడదని అధికారులను అప్రమత్తం చేశారు. నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేసి, సెన్సస్-2027 మొదటి దశను విజయవంతం చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రు, రాజేశ్వర్, డిఆర్ఓ స్రవంతి, తహశీల్దార్లు, మాస్టర్ ట్రైనర్ శ్రీహరి, సూపర్వైజర్లు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన బాంబు డిస్పోజల్ బృందం సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం మే08( సమయం న్యూస్) :** భద్రతా బలగాలతో పాటు సంయుక్తంగా నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్లలో మావోయిస్టులకు సంబంధించిన 06 డంప్ లను, 05 ఆయుధాలను స్వాధీనం చేసుకోవడంలో సమర్థవంతంగా విధులను నిర్వర్తించిన జిల్లా బాంబు డిస్పోజల్ బృందం సభ్యులను ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.అదేవిధంగా భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఏర్పాటు చేసినటువంటి 10 ఐ.ఇ.డి లను కనుగొని వాటిని అత్యంత చాకచక్యంగా నిర్వీర్యం చేసిన బీడీ టీం సిబ్బందిని అభినందిస్తూ క్లిష్ట పరిస్థితులలో బీడీ టీం ప్రదర్శించిన సమయస్ఫూర్తి,ధైర్యసాహసాలు ఎంతో గర్వకారణమని కొనియాడారు.సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పలు సూచనలు చేస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ అటవీ ప్రాంతాలలో తనిఖీలు చేసేటప్పుడు నిర్ణీత నిబంధనలను కచ్చితంగా పాటించాలని,స్వీయ రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచనలు చేశారు.నూతన ఉత్సాహంతో పనిచేస్తూ ప్రతిభ కనబరిచిన 12 మంది బీడీ టీం పోలీస్ సిబ్బందిని శుక్రవారం ఎస్పీ అభినందిస్తూ వారికి ప్రశంసా పత్రాలు,రివార్డులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆపరేషన్స్ రవి,దీణ టీం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ మేనేజర్ల బదిలీ

### : శ్రీనివాస్‌కు సత్కారం.. వికాస్ కుమార్‌కు ఆహ్వానం..



**పోతంగల్ మే 08( సమయం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం లికల్లూరులి గ్రామంలో కెనరా బ్యాంకు మేనేజర్ల వీడ్కోలు, స్వాగత సభ ఘనంగా జరిగింది.గత రెండేళ్లుగా ఉత్తమ సేవలందించి బదిలీపై వెళ్తున్న మేనేజర్ లిశ్రీనివాస్‌లి గారిని గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.ఖాతాదారుల పట్ల ఆయన చూపిన చొరవను ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం, నూతనంగా బాధ్యతలు చేపట్టిన మేనేజర్ లివికాస్ కుమార్‌లి గారికి గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలుకుతూ సత్కరించారు. గ్రామ సర్పంచ్ రాంరెడ్డి, ఉప్ప సర్పంచ్ దశరథ్, గ్రామ పెద్దలు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, రెడ్డి, హన్మంత్ పటేల్, బస్వంత్ రావు పటేల్, సొండే లింగప్ప, వోలె లింగప్ప,సాయినాథ్, కే సాయిలు,కెనరా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ నరేష్, క్యాషియార్ రమేష్, సిబ్బంది శ్రీనివాస్.ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చెన్నై వీధుల్లో సీఎస్‌కే స్టార్ల సందడి

**ఆటోలో షికారు.. పిల్లలతో గల్లీ క్రికెట్**

**చెన్నై, మే 8 :** ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఉన్న అభిమానమే ప్రత్యేకం. తాజాగా ఆ జట్టుకు చెందిన యువ విదేశీ ఆటగాళ్లు డెవాల్డ్ బ్రెవిస్, నూర్ అహ్మద్ చెన్నై నగర వీధుల్లో చేసిన సందడి అభిమానులను ఆకట్టుకుంటోంది. స్టార్ క్రికెటర్ల హంగులు పక్కనపెట్టి సామాన్యుల్లా నగరాన్ని చుట్టేస్తూ అభిమానులతో కలిసిపోయారు. మ్యాచ్‌ల మధ్యలో దొరికిన విరామ సమయంలో ఈ ఇద్దరు ఆటగాళ్లు ఖరీదైన కార్లను వదిలేసి ఆటో రిక్షాలో ప్రయాణించారు. చెన్నై వీధుల్లో ఆటోలో కనిపించిన వారిని చూసి అభిమానులు ఆశ్చర్యపోయారు. స్థానిక సంస్కృతిని ఆస్వాదిస్తూ వారు చేసిన ఈ ప్రయాణం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అక్కడితో ఆగకుండా ఓ స్థానిక మైదానానికి వెళ్లిన బ్రెవిస్, నూర్ అహ్మద్ అక్కడ క్రికెట్ ఆడుతున్న చిన్నారులతో కలిసి గల్లీ క్రికెట్ ఆడారు. చిన్నారులు బౌలింగ్ చేయగా బ్రెవిస్ సరదాగా షాట్లు ఆడుతూ అలరించాడు. అభిమానులతో చేతులు కలుపుతూ, ఫొటోలు దిగుతూ ఇద్దరూ సందడి చేశారు. తమ అభిమాన ఆటగాళ్లు ఇలా సాధారణ ప్రజల మధ్య కలిసిపోవడంతో సీఎస్‌కే అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియోలు, ఫొటోలు నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి.



## కోహ్లీ సలహానే అస్త్రంగా మార్చిన
# ప్రిన్స్ యాదవ్

**లక్నో, మే 8 :** ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో యువ పేసర్ ప్రిన్స్ యాదవ్ అందరి దృష్టిని ఆకర్షించాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కేవలం రెండు బంతుల్లోనే డకౌట్ చేయడంతో ఈ యువ బౌలర్ పేరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మ్యాచ్ అనంతరం ప్రిన్స్ చెప్పిన విషయాలు అభిమానులను మరింత ఆశ్చర్యానికి గురిచేశాయి. లక్ష్య ఛేదనలో విరాట్ కోహ్లీ సున్నాకే ఔటవడం గత తొమ్మిదేళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా 2017లో కోల్‌కతా జట్టుపై కోహ్లీ డకౌట్ అయ్యాడు. ఏకనా స్టేడియంలో ప్రిన్స్ యాదవ్ వేసిన వేగవంతమైన ఇన్‌స్వింగర్‌కు కోహ్లీ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. మ్యాచ్ తర్వాత మాట్లాడిన ప్రిన్స్ యాదవ్ ఆసక్తికర విషయాన్ని వెల్లడించాడు. "గత మ్యాచ్ అనంతరం విరాట్ భయ్యా నాతో మాట్లాడారు. పిచ్‌పై బంతి సీమ్ అవుతున్నప్పుడు లెంగ్త్ మార్చకుండా ఒకే ప్రాంతంలో క్రమంగా బౌలింగ్ చేయాలని సూచించారు. ఈ రోజు అదే సలహాను పాటించాను. ఆయన చెప్పినట్టుగానే బంతులు వేయడంతో వికెట్ దక్కింది" అని తెలిపాడు. ప్రిన్స్ మాటలు ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. గురువు ఇచ్చిన సలహానే శిష్యుడి ఆయుధంగా మారి చివరకు అదే కోహ్లీ వికెట్‌కు కారణమవడం విశేషంగా మారింది.

# వైభవ్‌పై ఇంగ్లండ్ దిగ్గజాల ప్రశంసలు



**లండన్, మే 8 :** టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యపరుస్తున్నాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే అరుదైన రికార్డులు సృష్టిస్తూ ఐపీఎల్‌లో బౌలర్లకు భయంకరంగా మారాడు. తాజాగా ఇంగ్లండ్ మాజీ క్రికెటర్లు కూడా వైభవ్ ఆటపై ప్రశంసల వర్షం కురిపించడం విశేషంగా మారింది. 'స్టిక్ టు క్రికెట్' అనే కార్యక్రమంలో పాల్గొన్న ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ ఫిల్ టఫ్నెల్ మాట్లాడుతూ.. వైభవ్ ఇదే ఫామ్ కొనసాగిస్తే 21 ఏళ్లకే అన్ని రికార్డులు సాధించి, భారీగా సంపాదించి రిటైర్ అయ్యే స్థాయికి చేరుకుంటాడని సరదాగా వ్యాఖ్యానించాడు. అతడి దూకుడు బ్యాటింగ్ చూస్తుంటే ప్రపంచ స్థాయి బౌలర్లకే భయం వేసేలా ఉందని చెప్పాడు. ఇక భారత ఆటగాళ్లపై తరచూ విమర్శలు చేసే మైఖేల్ వాన్ కూడా వైభవ్‌ను కొనియాడటం ఆసక్తికరంగా మారింది. క్రిస్ గేల్ లాంటి విధ్వంసకర ఆటగాడు కెరీర్ మధ్యలో 30 బంతుల్లో సెంచరీ చేస్తే.. వైభవ్ మాత్రం చిన్న వయసులోనే 35 బంతుల్లో శతకం బాదాడని ప్రశంసించాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటికే 37 సిక్సర్లు కొట్టి బౌలర్లపై ఆధిపత్యం చాటుతున్నాడని పేర్కొన్నాడు. మరో మాజీ కెప్టెన్ అలిస్టర్ కుక్ కూడా వైభవ్‌ను ప్రపంచంలోనే అత్యుత్తమ సిక్సర్ల హిట్టర్‌గా అభివర్ణించాడు. డేవిడ్ లాయిడ్ సహా పలువురు మాజీ ఆటగాళ్లు కూడా వైభవ్ ప్రతిభను కొనియాడారు. మొత్తంగా ఇంగ్లండ్ దిగ్గజాలంతా ఒకే వేదికపై భారత యువ ఆటగాడిని ప్రశంసించడం ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది.

# ఫిన్ అలెన్ విధ్వంసం!

## కేవలం 47 బంతుల్లో అజేయ సెంచరీతో చెలరేగిన ఫిన్ అలెన్

- ఢిల్లీపై 8 వికెట్ల తేడాతో కేకేఆర్ ఘన విజయం
- మొదట బ్యాటింగ్ చేసి 142 పరుగులకే పరిమితమైన క్యాపిటల్స్
- 34 బంతులు మిగిలి ఉండగానే కోల్‌కతా లక్ష్య ఛేదన
- బౌలింగ్‌లో సత్తా చాటిన కార్తీక్ త్యాగి, అనుకుల్ రాయ్





ఢిల్లీ (మనసులో మాట): ఐపీఎల్ లో భాగంగా శుక్రవారం అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ పై కోల్ కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకున్న కేకేఆర్ వ్యూహం ఫలించింది. బ్యాటింగ్, బౌలింగ్ లో సమష్టిగా రాణించి ఏకంగా 8 వికెట్ల తేడాతో ఢిల్లీని చిత్తు చేసింది. కేకేఆర్ ఆటగాడు ఫిన్ అలెన్ ఆకాశమే హద్దుగా చెలరేగి అజేయ సెంచరీతో జట్టుకు ఒంటిచేత్తో విజయాన్ని అందించాడు.

**తడబడ్డ ఢిల్లీ..**

మొదట బ్యాటింగ్ కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ కు కేకేఆర్ బౌలర్లు చుక్కలు చూపించారు. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి కేవలం 142 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓపెనర్ పతుమ్ నిస్సాంక 29 బంతుల్లో 50 పరుగులతో ఆకట్టుకోగా.. చివర్లో అశుతోష్ శర్మ 28 బంతుల్లో 39 పరుగులు, కేఎల్ రాహుల్ 14 బంతుల్లో 23 పరుగులు చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించారు. కోల్ కతా బౌలర్లలో కార్తీక్ త్యాగి 4 ఓవర్లలో 25 పరుగులిచ్చి 2 వికెట్లు తీయగా.. అనుకుల్ రాయ్ 31 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. కామెరూన్ గ్రీన్ కు 1 వికెట్ దక్కింది.

**అలెన్ సుడిగాలి ఇన్నింగ్స్..**



స్వల్ప లక్ష్య ఛేదనలో కోల్ కతా ఎక్కడా తడబడలేదు. ఓపెనర్ ఫిన్ అలెన్ ఢిల్లీ బౌలర్లపై సుడిగాలిలా విరుచుకుపడ్డాడు. కేవలం 47 బంతుల్లోనే అజేయంగా 100 పరుగులు సాధించి ఢిల్లీ ఆశలపై నీళ్లు చల్లాడు. అతడికి తోడుగా కామెరూన్ గ్రీన్ 27 బంతుల్లో 33 పరుగులతో నాటౌట్ గా నిలిచి విజయానంతరమే పెవిలియన్ కు చేరాడు. అజింక్య రహానే 9 బంతుల్లో 13 పరుగులు చేశాడు. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్ కు మాత్రమే 1 వికెట్ దక్కింది. ముఖేష్ కుమార్ 0.2 ఓవర్లు బౌలింగ్ చేసి 7 పరుగులు ఇవ్వగా, లుంగీ ఎంగిడి 2 ఓవర్లలో 7 పరుగులు ఇచ్చాడు. ఫుల్ జోష్ లో ఆడిన కేకేఆర్ మరో 34 బంతులు మిగిలి ఉండగానే 14.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 147 పరుగులు సాధించి దర్జాగా విజయం సాధించింది.

# పీఎల్‌లో బౌలర్లకు చుక్కలు

**అత్యంత ఖరీదైన స్పెల్స్ ఇవే!**



**ముంబై, మే 8 :** ఐపీఎల్ 2026 సీజన్‌లో బ్యాటర్లు విధ్వంసం సృష్టిస్తూ బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నారు. ఇప్పటికే టోర్నీ 50 మ్యాచ్‌ల మైలురాయిని దాటేసిన నేపథ్యంలో భారీ స్కోర్లు సాధారణంగా మారిపోయాయి. ముఖ్యంగా కొందరు స్టార్ బౌలర్లు ఒకే మ్యాచ్‌లో భారీగా పరుగులు సమర్పించుకుని చెత్త రికార్డులు మూటగట్టుకున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు అత్యధిక పరుగులు ఇచ్చుకున్న టాప్-5 బౌలర్ల జాబితాలో పంజాబ్ కింగ్స్‌కు చెందిన ముగ్గురు బౌలర్లు ఉండటం విశేషం. జాబితాలో అగ్రస్థానంలో పంజాబ్ కింగ్స్ పేసర్ జేవియర్ బార్ట్లెట్ నిలిచాడు. ఏప్రిల్ 25న ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడు తన నాలుగు ఓవర్లలో ఏకంగా 69 పరుగులు ఇచ్చాడు. ఆ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ అజేయంగా 152 పరుగులతో చెలరేగడంతో బార్ట్లెట్ బౌలింగ్ పూర్తిగా తేలిపోయింది. రెండో స్థానంలో టీమిండియా స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ఉన్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో ఏప్రిల్ 28న జరిగిన మ్యాచ్‌లో నాలుగు ఓవర్లలో 68 పరుగులు ఇచ్చి కేవలం ఒక వికెట్ మాత్రమే తీశాడు. స్వదేశీ మైదానంలోనే అతడు భారీగా పరుగులు సమర్పించుకోవడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. మూడో స్థానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ బౌలర్ సాకిబ్ హుస్సేన్ నిలిచాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడు నాలుగు ఓవర్లలో 62 పరుగులు ఇచ్చాడు. ఈ సీజన్‌లో కొన్ని మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించిన సాకిబ్, పంజాబ్ బ్యాటర్ల దాడికి తట్టుకోలేకపోయాడు. నాలుగో స్థానంలో మరో పంజాబ్ కింగ్స్ బౌలర్ మార్కో యాన్సెన్ ఉన్నాడు. మే 6న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో నాలుగు ఓవర్లలో 61 పరుగులు ఇచ్చాడు. ఆ మ్యాచ్‌లో పంజాబ్ ఓటమికి బౌలర్ల వైఫల్యమే ప్రధాన కారణంగా మారింది. ఐదో స్థానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్ ప్రఫుల్ హింగే ఉన్నాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో ఏప్రిల్ 18న జరిగిన మ్యాచ్‌లో నాలుగు ఓవర్లలో 60 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఐదుగురు బౌలర్లు ఒక్క ఇన్నింగ్స్‌లో 60కిపైగా పరుగులు ఇచ్చుకోవడం టీ20ల్లో బ్యాటర్ల ఆధిపత్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

# హనీ ట్రాప్ ప్రమాదంపై అప్రమత్తం

**ఐపీఎల్ ఆటగాళ్లకు బీసీసీఐ హెచ్చరిక..**



**ముంబై, మే 8 :** ఐపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో ఆటగాళ్లు, జట్టు సిబ్బందికి భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక హెచ్చరిక జారీ చేసింది. హనీ ట్రాప్ ఘటనలు జరిగే అవకాశాలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేస్తూ అన్ని ఫ్రాంచైజీలకు ప్రత్యేక మార్గదర్శకాలను పంపించింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా పంపిన లేఖలో ఆటగాళ్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హోటల్ గదుల్లోకి అనుమతి లేని వ్యక్తులను తీసుకురావద్దని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన ఆటగాళ్లపై సస్పెన్షన్ సహా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.

ఏడు పేజీల మార్గదర్శకాల లేఖను అన్ని జట్లకు పంపినట్లు సమాచారం. ఆటగాళ్లు, సిబ్బందిపై నిఘా పెట్టేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ బృందంలో బీసీసీఐ మరియు ఐపీఎల్ ఆపరేషన్స్ విభాగాల సభ్యులు ఉంటారు. హోటల్ గదుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించే అవకాశం ఉందని బీసీసీఐ తెలిపింది. అనుమతి లేని వ్యక్తులు కనిపిస్తే సంబంధిత ఆటగాడిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. అవసరమైతే సస్పెండ్ చేసే అవకాశాలు కూడా ఉన్నాయని పేర్కొంది. టీమ్ సభ్యుల గదుల్లోకి ఇతరులను అనుమతించబోమని బీసీసీఐ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. హోటల్ బయటకు వెళ్లే ముందు ఆటగాళ్లు సెక్యూరిటీ లైజన్ అధికారి లేదా టీమ్ ఇంటిగ్రిటీ అధికారికి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. హోటల్ పరిసరాల్లో తిరగాలన్నా టీమ్ మేనేజర్ అనుమతి తప్పనిసరి చేశారు. ఐపీఎల్ అవినీతి నిరోధక మరియు భద్రతా విభాగం సమర్పించిన నివేదికలో డగౌట్లు, బస్సులు, హోటళ్ల వద్ద ఆటతో సంబంధం లేని వ్యక్తులు సంచరిస్తున్నట్లు గుర్తించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ కూడా అవినీతి నిరోధక విభాగం నివేదిక అందిన విషయాన్ని ధృవీకరించారు. ప్రస్తుతం ఈ అంశం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



## ‘సతీ లీలావతి’ ఎలా ఉందంటే?

**హైదరాబాద్, మే 8 :** వివాహం తర్వాత కొంత విరామం తీసుకున్న లావణ్య త్రిపాఠి నటించిన తాజా కుటుంబ కథా చిత్రం ‘సతీ లీలావతి’ నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భార్యాభర్తల మధ్య పెరుగుతున్న దూరాలు, అపార్థాలు, భావోద్వేగాల నేపథ్యంలో దర్శకుడు తాతినేని సత్య ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. అయితే ఈ సినిమా ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుందో ఇప్పుడు చూద్దాం. కథ విషయానికి వస్తే.. ప్రముఖ దర్శకురాలు లీలావతి చిన్ననాటి భయాలతో మానసికంగా ఇబ్బంది పడుతూ ఉంటుంది. సైకాలజిస్ట్ రామ్ సేతు సహాయంతో ఆ సమస్యల నుంచి బయటపడిన ఆమె, చివరకు అతడినే ప్రేమించి వివాహం చేసుకుంటుంది. కానీ పెళ్లైన కొన్నేళ్ల తర్వాత సేతు మరో మహిళతో ప్రేమలో ఉన్నానని చెప్పి విడాకులు కోరుతాడు. దీంతో లీలావతి తీసుకున్న నిర్ణయం వారి జీవితాలను ఎలా మార్చింది? చివరకు ఈ దంపతుల బంధం ఏ దిశగా వెళ్లింది? అనేదే సినిమా ప్రధాన కథ. సినిమాలో లావణ్య త్రిపాఠి నటన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. భావోద్వేగ సన్నివేశాల్లో ఆమె నటన సహజంగా అనిపిస్తుంది. భర్తతో సంబంధం దెబ్బతిన్న మహిళ పాత్రలో మంచి అభినయం కనబరిచారు. దేవ్ మోహన్ తన పాత్ర పరిధిలో నటించాడు. నరేష్, పవిత్ర లోకేష్, సప్తగిరి తదితరులు తమ పాత్రలకు న్యాయం చేశారు. దర్శకుడు చెప్పాలనుకున్న అంశం మంచిదే అయినప్పటికీ, కథనంలో కొత్తదనం లేకపోవడం సినిమాకు పెద్ద లోపంగా మారింది. మొదటి భాగం కొంతవరకు ఆసక్తికరంగా సాగినా, రెండో భాగంలో కథ గందరగోళంగా మారుతుంది. అవసరం లేని ట్రాక్స్, బలహీనమైన మలుపులు సినిమాను నెమ్మదింపజేస్తాయి. ముఖ్యంగా హాస్య సన్నివేశాలు ఆశించిన స్థాయిలో పనిచేయలేదు. సాంకేతికంగా చూస్తే సంగీత దర్శకుడు మిక్కీ జే మేయర్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకు బలం చేకూర్చింది. ఛాయాగ్రహణం కూడా ఆకట్టుకుంటుంది. నిర్మాణ విలువలు బాగున్నాయి.

## జ్యోతి రాయ్ మెరుపులు

**హైదరాబాద్, మే 8 :** బుల్లితెర నటి జ్యోతి రాయ్ మరోసారి తన గ్లామర్ ఫొటో షూట్‌తో సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తోంది. ‘గుప్పెడంత మనసు’ ధారావాహిక ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈ అందాల నటి, ఇప్పుడు వెబ్ సిరీస్‌లు మరియు సినిమాలతో బిజీగా మారింది. నటనతో పాటు తన అందంతోనూ అభిమానులను ఆకట్టుకుంటున్న జ్యోతి రాయ్ తాజా ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా పూల డిజైన్ గౌనులో జ్యోతి చేసిన ఫొటో షూట్ అభిమానులను కట్టిపడేస్తోంది. సహజమైన అందం, స్టైలిష్ లుక్‌తో ఆమె ఇచ్చిన పోజులు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా చిరునవ్వుతో కనిపించిన ఆమె ఫొటోలకు అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. ‘గుప్పెడంత మనసు’ ధారావాహికలో రిషి తల్లి జగతి పాత్రలో నటించిన జ్యోతి రాయ్, తన అద్భుత నటనతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. వయసుకు మించిన పాత్రలో ఎంతో సహజంగా నటించి ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం ధారావాహికలకు దూరంగా ఉంటూ సినిమాలు, వెబ్ సిరీస్‌లలో ప్రధాన పాత్రలు పోషిస్తోంది. ఇటీవల ఆమె ప్రధాన పాత్రలో నటించిన ‘కిల్లర్’ చిత్రం కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఇక తాజా ఫొటో షూట్‌తో మరోసారి అభిమానులను అలరిస్తూ సామాజిక మాధ్యమాల్లో ట్రెండింగ్‌గా మారింది.






## ఎన్టీఆర్ న్యూ లుక్ వైరల్..

### మాస్ అవతార్‌లో యంగ్ టైగర్ అదుర్స్

**హైదరాబాద్, మే 8 :** యంగ్ టైగర్ ఎన్టీఆర్‌కు సంబంధించిన కొత్త ఫొటో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ పంచుకున్న ఈ నలుపు-తెలుపు చిత్రం అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఇందులో ఎన్టీఆర్ పూర్తిగా కొత్త స్టైల్‌లో కనిపించడంతో అభిమానులు ఫిదా అవుతున్నారు. తడిసిన జుట్టు, ట్రిమ్ చేసిన గడ్డం, నోటిలో టూత్‌పిక్‌తో ఎంతో ఇంటెన్స్ మాస్ లుక్‌లో ఎన్టీఆర్ కనిపించాడు. గత చిత్రాలతో పోలిస్తే మరింత సన్నగా, స్టైలిష్‌గా మారిన ఆయన రూపం ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఫొటోను పంచుకున్న తమన్ కూడా ఎన్టీఆర్ స్టైల్‌పై ప్రశంసలు కురిపించినట్లు తెలుస్తోంది. అభిమానులు అయితే ఈ లుక్ చూసి “ఇదే అసలైన మాస్ అవతార్” అంటూ కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఆయన ఫిజిక్‌లో వచ్చిన మార్పు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇక ఈ కొత్త లుక్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించబోతున్న ‘డ్రాగన్’ చిత్రం కోసమేనన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రశాంత్ నీల్ సినిమాల్లో హీరోలు పవర్‌ఫుల్, రఫ్ అండ్ రా స్టైల్‌లో కనిపిస్తుంటారు. ఎన్టీఆర్ తాజా రూపం కూడా అదే తరహాలో ఉండటంతో అభిమానులు ఈ అంచనాలు వేస్తున్నారు. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతం ఈ ఫొటో సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతోంది. ఎన్టీఆర్ అభిమానులు కొత్త పోస్టర్లు, ఎడిట్లతో నెట్టింట హల్‌చల్ చేస్తున్నారు. ఇక యంగ్ టైగర్ తదుపరి చిత్రం కోసం అభిమానులు మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## 47లోనూ అదే అందం..

### తన డైట్ సీక్రెట్ చెప్పిన భూమిక

హైదరాబాద్, మే 8 : ఒకప్పుడు తెలుగు సినీ పరిశ్రమలో స్టార్ కథానాయికగా వెలుగొందిన భూమిక చావ్లా ఇప్పటికీ అదే అందం, ఫిట్‌నెస్‌తో అభిమానులను ఆకట్టుకుంటోంది. 47 ఏళ్ల వయసులోనూ ఎంతో యంగ్‌గా కనిపిస్తున్న భూమిక తాజాగా తన ఆరోగ్య రహస్యాలను, రోజువారీ జీవనశైలిని అభిమానులతో పంచుకుంది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె తన డైట్ ప్లాన్, ఫిట్‌నెస్ అలవాట్ల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ‘యువకుడు’ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భూమిక, ‘ఖుషీ’, ‘ఒక్కడు’, ‘సింహాద్రి’, ‘వాసు’, ‘మిస్సమ్మ’ వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. పెళ్లి తర్వాత కొంతకాలం సినిమాలకు దూరమైన ఆమె, ఇప్పుడు మళ్లీ కీలక పాత్రలతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. తన అందం వెనుక ఎలాంటి ఖరీదైన డైట్‌లు లేదా కఠినమైన నియమాలు లేవని భూమిక తెలిపింది. తాను పూర్తిగా శాఖాహారినని, ఇంట్లో తయారుచేసిన సాధారణ ఆహారానికే ప్రాధాన్యం ఇస్తానని చెప్పింది. ఆహారంలో మసాలాలు చాలా తక్కువగా ఉంటాయని, ఏది తిన్నా మితంగా తినడమే తన ఆరోగ్య రహస్యమని వెల్లడించింది ప్రతిరోజూ యోగా, వాకింగ్ తప్పకుండా చేస్తానని భూమిక చెప్పింది. మానసిక ప్రశాంతత కోసం యోగా ఎంతో ఉపయోగపడుతుందని, శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి స్విమ్మింగ్ కూడా చేస్తానని తెలిపింది. ఎక్కువగా నీరు తాగడం, తాజా పండ్లు తీసుకోవడం తన అలవాటని పేర్కొంది. సరైన నిద్ర కూడా ఆరోగ్యానికి చాలా ముఖ్యమని భూమిక వెల్లడించింది. రాత్రి 10:30 లోపే నిద్రపోవడానికి ప్రయత్నిస్తానని, తగినంత విశ్రాంతి లేకపోతే చిరాకు వస్తుందని చెప్పింది. మనసు ప్రశాంతంగా ఉంటేనే చర్మం కాంతివంతంగా ఉంటుందని ఆమె అభిప్రాయపడింది. ఇక ప్రస్తుతం భూమిక మరోసారి సినిమాల్లో బిజీ అవుతోంది. ఇటీవల తల్లి పాత్రల్లోనూ తన నటనతో ఆకట్టుకుంటున్న ఆమె, మంచి కథలు వస్తే మరిన్ని తెలుగు సినిమాల్లో నటించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.

## సూర్యపై క్రష్ ఉందన్న లైలా

**హైదరాబాద్, మే 8:** ఒకప్పుడు తెలుగు సినీ పరిశ్రమలో స్టార్ కథానాయికగా ప్రత్యేక గుర్తింపు సంపాదించిన లైలా చాలా కాలం తర్వాత మళ్లీ టాలీవుడ్‌లో సందడి చేస్తున్నారు. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా తమిళ స్టార్ హీరో సూర్యపై తనకు ఉన్న అభిమానాన్ని సరదాగా వెల్లడించడం అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న లైలా తన సినీ ప్రయాణం, రీఎంట్రీ అనుభవాల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా హీరో సూర్య గురించి ప్రస్తావిస్తూ.. “నాకు సూర్యపై చాలా పెద్ద క్రష్ ఉండేది. ఆయన నటన, వ్యక్తిత్వం నాకు చాలా ఇష్టం” అంటూ నవ్వుతూ చెప్పారు. ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. అలాగే చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ తెలుగు సినిమాలో నటించడం ఎంతో ఆనందంగా ఉందని లైలా తెలిపారు. ప్రస్తుతం విడుదలైన ‘గోదారి గట్టుపైన’ చిత్రంలో నటించడం తనకు మంచి అనుభూతినిచ్చిందని చెప్పారు. ముఖ్యంగా గోదావరి ప్రాంతపు సహజ వాతావరణం, కథలోని భావోద్వేగాలు తనను బాగా ఆకట్టుకున్నాయని వెల్లడించారు. తెలుగు ప్రేక్షకుల ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేనని లైలా పేర్కొన్నారు. గతంలో తాను నటించిన సినిమాలకు ప్రేక్షకులు చూపిన ఆదరణ వల్లే మళ్లీ నటించాలనే ఆసక్తి కలిగిందని తెలిపారు. మంచి కథలు, బలమైన పాత్రలు వస్తే ఇకపై కూడా తెలుగు సినిమాల్లో కొనసాగుతానని స్పష్టం చేశారు. లైలా రీఎంట్రీపై అభిమానులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు తన అందం, నటనతో ప్రేక్షకులను అలరించిన ఆమె మళ్లీ తెరపై కనిపించడం పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తోందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.







Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 7036644111, 9490140565